# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

నిజం News — Voice of Truth

సూర్యాపేట | శనివారం | 19-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 50 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న వార్నింగ్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా నోటిఫికేషన్లు జారీ చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుర్చీని లాగేస్తామని శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని భావించామని, కానీ నోటిఫికేషన్ల ద్వారా బీసీలకు అన్యాయం చేస్తే ఆయన పదవీ కాలం ముగిసినట్లేనని అన్నారు..

## ఖాళీ అయిన గిరిజన ఆశ్రమం పాఠశాల





పాఠశాల గేటుకు తాళం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 18 నిజం చెపుతాం

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు ఈనెల 23 తేదీ వరకు స్కూలు నడపాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉన్నా కూడా నిర్మల్ జిల్లా గ్యాంగాపూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమన్నత పాఠశాల లో మాత్రం గురువారం 17వ తేదీ మధ్యాహ్నమే పిల్లలందరినీ ఇంటికి పంపించేశారు. ఈనెల 23 తేదీన ప్రతి ఒక్క స్కూల్ కి వేసవి సెలవులు ప్రభుత్వం ప్రకటించింది కానీ గ్యాంగాపూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమన్నంత పాఠశాల వారం రోజుల ముందే సెలవు ముందే ప్రకటించడం జరిగింది పిల్లలందరినీ 17 తారీకు రోజున మధ్యాహ్నం అందరినీ ఇంటికి పంపించేశారు గిరిజన సంక్షేమ ఆశ్రమన్నంత పాఠశాలకు వెళ్లగా పాఠశాల గేటుకు తాళం వేసినట్టుగా తెలిసింది. విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఎందుకు మూసి వేశారని పిల్లల తల్లిదండ్రులు అడగగా అధికారులకు అడగగా మాకేం తెలవదు అన్నట్టుగా సమాధానం తెలిపారు. ఈ యొక్క విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ ఆశ్రమం నందు పాఠశాల పై చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరారు.

ఆశ్రమ పాఠశాలలో దాదాపు 300 పిల్లలకు ఒక పూట మధ్యాహ్న భోజనానికి 50 కిలోల బియ్యం మరియు నైట్ డిన్నర్ కోసం 50 కిలోల బియ్యం అయితే అని ఒక రోజుకి ఒక క్వింటాలు బియ్యం అవుతాయి అయితే ఏడు రోజులకి ఏడు క్వింటాలు బియ్యం చొప్పున ఆ యొక్క బియ్యం అవుతాయి ఆ యొక్క బియ్యాన్ని తదితర వస్తువులు అన్నీ కలిపి ఒక వారానికి లక్ష రూపాయలు అవుతాయని వార్డెన్ తెలిపాడు




# తెలంగాణలో తోషిబా భారీ పెట్టుబడులు..

- హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో కొత్త ఫ్యాక్టరీ పెట్టనున్న తోషిబా
- జపాన్ లో రేవంత్ సమక్షంలో ఒప్పందం
- రూ. 562 కోట్ల పెట్టుబడులు పెడుతున్న తోషిబా
- టోక్యో వాటర్ ఫ్రంట్ పరిశీలించిన రేవంత్ టీమ్
- హైదరాబాద్లో 10 వేల కోట్లతో అతి పెద్ద ఏఐ డేటా సెంటర్

ఏప్రిల్18,(నిజం చెపుతాం) జపాన్ దిగ్గజ సంస్థ తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ షిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. దీంతోపాటు పవర్ ట్రాన్స్ ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్ గేర్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్ గ్రేడ్ చేయనుంది. కొత్త ప్లాంట్ ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు రానున్నాయి. టీటీడీఐకి రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలు ఉన్నాయి. కొత్త పెట్టుబడులతో ఇప్పుడు మూడో ఫ్యాక్టరీ రానుంది. ఒప్పందం ప్రకారం సంగారెడ్డి జిల్లా రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. అదే విధంగా, పవర్ ట్రాన్స్ ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్ గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించేందుకు ఇప్పటికి ఉన్న ఫ్యాక్టరీలను ఆధునీకరించనుంది. ఈ ప్రాజెక్టు కోసం తోషిబా సంస్థ రూ.562 కోట్ల పెట్టుబడి కేటాయించనుంది. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్ను తీర్చడమే కాక, గణనీయమైన ఉద్యోగ అవకాశాలను సృష్టించనుంది. రుద్రారంలో ఇప్పటికీ రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ. ఈ కొత్త పెట్టుబడితో మూడవ ఫ్యాక్టరీని నెలకొల్పడంతో పాటు, ప్రస్తుత ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. ఈ ఒప్పందం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరివర్తనలో తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో ఉందని, పరిశ్రమల భాగస్వామ్యం, వ్యూహాత్మక సహకారాల ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని, తోషిబాతో ఈ ఒప్పందం పారిశ్రామిక రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు.

## రూ. 2 వేల కోట్లను దోచుకునేందుకు సోనియా ప్రయత్నించారు...

- నేషనల్ హెరాల్డ్ ద్వారా దేశ సంపదను దోచుకునేందుకు కాంగ్రెస్ సిద్ధమయిందన్న సంజయ్
- నేషనల్ హెరాల్డ్ కేసు బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటిది కాదన్న కేంద్ర మంత్రి
- యూపీఏ హయాంలోనే సీబీఐ దర్యాప్తు మొదలయిందని వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్18,(నిజం చెపుతాం) కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రూ. 2 వేల కోట్ల ప్రభుత్వ సంపదను కాజేసేందుకు సోనియాగాంధీ ప్రయత్నించారని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ ద్వారా దేశ సంపదను దోచుకునేందుకు కాంగ్రెస్ సిద్ధమయిందని అన్నారు. ఈ కేసు బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటిది కాదని... 2011లో యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడే సీబీఐ దర్యాప్తు మొదలయిందని చెప్పారు. ఆ సమయంలోనే సోనియా, రాహుల్ బెయిల్ పొందారని తెలిపారు. ఈ కేసుతో బీజేపీకి సంబంధం లేదని అన్నారు. తప్పు చేసిన వారు స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారని చెప్పారు.

## ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

- అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధిర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు, పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డీఆర్డీఏ, పిడి పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు. చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు.



## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు..

- భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా పేర్కొన్న ప్రధాని
- ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రత్యేక పోస్టు

భారతీయులు ఎంతో పవిత్రంగా భావించే భగవద్గీతకు యునెస్కో గుర్తింపు దక్కింది. భగవద్గీతతో పాటు భరతముని రాసిన నాట్య శాస్త్రానికి కూడా ఈ గుర్తింపు దక్కడం విశేషం. భారతదేశ సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి చారిత్రాత్మక గుర్తింపుగా వీటికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు దక్కింది.భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు దక్కడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.

## ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ

### నేతలకు కీలక సూచనలు చేసిన కేసీఆర్

- ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- వరంగల్ జిల్లా నేతలతో ఫామ్ హౌస్ లో కేసీఆర్ భేటీ
- సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీలు కవిత, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్18,(నిజం చెపుతాం) ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లాకు చెందిన పలువురు నేతలు, మహిళా నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో సమావేశమయ్యారు. రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు, సభను విజయవంతం చేయడంలో వారి భాగస్వామ్యం, కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ విప్ దాస్యం విజయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీశ్ కుమార్, జీవన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## నేడు దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన వీహెచ్‌పీ

వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ బెంగాల్ లో హింసాత్మక ఘటనలు

ఏప్రిల్18,(నిజం చెపుతాం దేశ వ్యాప్త సమ్మెకు విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పిలుపునిచ్చింది. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ లోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ముర్షిదాబాద్ అల్లర్లలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. ఈ హింసాత్మక ఘటనలను వీహెచ్‌పీ ఖండించింది. బెంగాల్ లో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసింది.



## అంతకంతకు పెరుగుతున్న బంగారం దిగుమతులు

- మార్చిలో బంగారం దిగుమతుల విలువ 191.13 శాతం పెరుగుదల

దేశంలో బంగారం ధరలు చుక్కలనంటుతున్నప్పటికీ, పసిడి దిగుమతులు మాత్రం భారీగా పెరిగాయి. ముఖ్యంగా మార్చి నెలలో బంగారం దిగుమతుల విలువలో అనూహ్యమైన వృద్ధి నమోదైంది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2024 మార్చిలో బంగారం దిగుమతుల విలువ ఏకంగా 191.13 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్లకు (భారత కరెన్సీలో సుమారు రూ. 38,000 కోట్లు) చేరింది. అంతకుముందు నెలతో పోలిస్తే ఈ పెరుగుదల గణనీయంగా ఉంది. ఈ స్థాయిలో దిగుమతులు పెరగడం దేశ వాణిజ్య లోటుపై మరింత ఒత్తిడి పెంచుతోంది.

# వడ్త్య కేస్లీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్





డిండి ఏప్రిల్18 నిజంచెపుతాం:డిండి మండలంలోని సింగరాజు పల్లి తండా గ్రామానికి చెందిన వడ్త్య కేస్లీ గత కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని నేడు డిండి మండలంలోని సింగరాజు పల్లి తండాలో వారి స్వగృహంలో వడ్త్య కేస్లీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్.వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్ ,బిక్కు నాయక్, మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, సీనియర్ నాయకులు బద్దెల శ్రీనివాస్ యాదవ్,సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, తుం అమిత్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్ రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన నూతన ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం



ఆలేరు ఏప్రిల్ 18 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య భవనం వద్ద ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్ మరియు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు నూరి వీరేశం ల అధ్యక్షతన ఆర్యవైశ్య సంఘం పట్టణ సమావేశం నిర్వహించడం జరిగింది.ఆర్యవైశ్య సంఘం ఆలేరు పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా సముద్రాల శ్రీనివాస్ (ఐడియా),ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్,సముద్రాల రవి,కోశాధికారి సముద్రాల శీను,బిలాల్పూర్ సహా కార్యదర్శి తోట ప్రశాంత్,పొద్దుటూరి కుమార్,ఉపాధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్,పవర్ బి.కాశీనాథ్,పిఆర్ఓ చొల్లేటి నాగేశ్వర్,కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరు మల్లికార్జున్,నాగ బండి నాగేందర్,పడకంటి సందీప్,మురారి శెట్టి వెంకటేష్,మురారి శెట్టి అశోక్,పొద్దుటూరి మల్లేశం,ముఖ్య సలహాదారులుగా పసుపు నూరి వీరేశం,సముద్రాల సత్యం,సిహెచ్.ప్రకాష్,తాటికొండ ఉపేందర్,గంప కృష్ణ,సముద్రాల శ్రీధర్,ఐత వెంకటేష్,నాగబండి జగదీష్,గందె అంజయ్య లు గా ఎన్నికయ్యారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



డిండి ఏప్రిల్ 18, నిజంచెపుతాం:డిండిమండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకేపీ,పి. ఏ సి ఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పొలంలో కష్టపడి పంటలు పండిస్తేనే కోటీశ్వరుడికి అయినా పేదవాడికి అయినా అన్నం పెట్టేది రైతే.కష్టపడి పంట పండించిన రైతుకు వ్యవసాయ మార్కెట్ లో ఎలాంటి కష్టం లేకుండా ధాన్యాన్ని అమ్ముకుని ఆనందంగా ఇంటికి వెళ్ళే విదంగా ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నాం అని అన్నారు.ఇది రైతు ప్రభుత్వం, రైతుల మేలుకోరే ప్రభుత్వం.దొడ్డు రకాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటుగా గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్న రకాలకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నది మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు.రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ,రాళ్లు,రంగు మారిన ధాన్యం లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు.రైతులు పంట నమోదు చేసుకొని వారు సంబంధిత గ్రామ ఏఈఓ లను సంప్రదించి తమ పంటను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింకు లేని వాళ్ళు ఆధార్ సెంటర్ లో ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ జిరాక్స్,బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించగలరని తెలిపారు. రేవంత్ రెడ్డి గారు రైతు బిడ్డ, రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు, రైతులకు మేలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో అత్యధికంగా నిధులను కేటాయించారు అనిఅన్నారు.ధరణి ఉన్నప్పుడురైతుల సమస్యల పరిష్కారం కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది కానీ భూభారతితో అధికారులే రైతుల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించబోతున్నారు..ఇప్పటికే మహిళలకు ఆర్.టి.సి బస్సులలో ఉచిత ప్రయాణం, 500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా అమలవుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, పోల వెంకటేష్ తహసీల్దార్ ఆంజనేయులు, వ్యవసాయ అధికారి రహేనా, డి.టి.సి.ఎస్. హన్మంతు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు బిక్కు నాయక్, గోవింద్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు, సీనియర్ నాయకులు తూం సుమిత్ రెడ్డి, మేకల కాశన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, పొలం లక్ష్మణ్, తేజు నాయక్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య, లక్పతి నాయక్, వెంకటేష్, మల్లేష్, మహిళా నాయకురాలు మాణిక్యమ్మ, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,పి. ఏ సి ఎస్ డైరెక్టర్లు, అధికారులు అసిస్టెంట్ వ్యవసాయ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



చౌటుప్పల్,ఏప్రిల్18(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 758 లోని 322 మంది దండు మల్కాపురం గ్రామ రైతులకు సంబందించిన నష్టపరిహారం గత 7 సంవత్సరాల నుంచి పెండింగ్ లో వున్నా సమస్యను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో ఆగిపోయిన 2,73,63,451కోట్ల రూపాయల నష్టపరిహారం అందజేయించిన సందర్భంగా వారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్,రామలింగేశ్వర స్వామి చైర్మన్ మల్కాజ్గిరి బాబు,రామస్వామి,లచ్చి రెడ్డి,అత్తాపురం భూపాల్ రెడ్డి,మహ్మద్ గౌస్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చౌటుప్పల్,ఏప్రిల్ 18(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామానికి చెందిన నల్ల యాది రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థ వెంకట్ రెడ్డి స్వయంగా అతని ఇంటికి వెళ్ళి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా అర్థ వెంకటరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప వరం అని తెలియజేశారు.

# కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి





**-రాజపేట సన్నహాక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**- గులాబీ దండు కదం తొక్కాలి మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్**

**-27న అన్ని గ్రామాల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలి**

రాజపేట,ఏప్రిల్18(నిజంచెపుతాం) కేసీఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సభ విజయవంతం కోసం శుక్రవారం రాజపేట మండల కేంద్రంలోని చేల్మెడి ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ మండల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 27న సభకు వెళ్లే ముందు అన్ని గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. 25 వసంతాల జాతరకు గులాబీ దండు కదం తొక్కాలని, ఆ సభను చూసి కాంగ్రెసోల్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని,ప్రభుత్వ వైఫల్యాలను గడప గడప వివరిస్తూ సభకు జన సమీకరణ చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తుంటే కేసులు పెట్టి గొంతులో నొక్కుతున్నారని ఆరోపించారు. పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బొందుగుల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఇప్ప వెంకటయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జశ్వంత్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు గుర్రం నరసింహులు,గుంటి కృష్ణ,మరల్ల నాగరాజు, నాయకులు జూకంటి బాలస్వామి,బొంగోని ఉప్పలయ్య,భోగ హరినాథ్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





చౌటుప్పల్,ఏప్రిల్ 18(నిజం చెపుతాం): పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తాళ్ల సింగారం,గుండ్ల బావి, అంకిరెడ్డిగూడెం,పంతంగి గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. చౌటుప్పల్ పిఎసిఎస్ అధ్యక్షులు అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మాట్లాడుచూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని,ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు.సన్నరకం ధాన్యానికి మద్దతు ధర రూపాయలు 2320/-,బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలియజేశారు.అనంతరం సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ ను శాలువా,బొకేతో ఘనంగా సన్మానించారు.చౌటుప్పల్ మండలంలో నూతనంగా ఎస్.లింగోటం గ్రామంలో ఒక సొసైటీ ఏర్పాటు చేయనున్నట్లు డీసీసీబీ చైర్మన్ కుంభ శ్రీనివాసరెడ్డి తెలిపారు.దీనికి గాను సంఘ అధ్యక్షులు మరియు పాలకవర్గం డీసీసీబీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ హరిక్రిష్ణ,కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ కే.సురేష్,మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,మాజీ ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,డైరెక్టర్లు భాతరాజు సాయిలు,సప్పిడి వెంకట్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ చీర్క సంజీవరెడ్డి,మాజీ సర్పంచులు బాతరాజు సత్యం,ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్,సుర్వి మల్లేష్ గౌడ్,పబ్బు రాజు గౌడ్,బోయ దేవేందర్ బొబ్బిళ్ళ మురళి,గిర్కటి నిరంజన్ గౌడ్,దూడల బిక్షం గౌడ్,షాది ఖానా చైర్మన్ కరీం,ఏఎంసి డైరెక్టర్లు బోయ వెంకట్,ఢిల్లీ చంద్రకళ,పబ్బు శ్రీకాంత్,మరియు ఢిల్లీ మాధవరెడ్డి,అర్థ వెంకట్ రెడ్డి,కొత్త పర్వతాలు,చిర్క అంజిరెడ్డి,సుర్కంటి రామిరెడ్డి,జాల మల్లేష్,సుర్వి సత్తయ్య,సుర్కంటి వెంకటరెడ్డి,గుత్త శ్రీధర్ రెడ్డి,పిల్లలమర్రి మధుసూదన్,ఎండీ హన్నుభాయ్,యాట శంకరయ్య,ఏఈఓలు వెన్నెల, ఉమామహేశ్వరి,కార్యదర్శి వై.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**- బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు వాకుండోతు రాజు నాయక్**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 18,(నిజం చెపుతాం):బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు వాకుండోత్ రాజు నాయక్ పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అడ్డగోలుగా వాగ్దానాలు చేసి నేడు వాటిని తీర్చలేక ప్రజలను మభ్య పెడుతున్నటువంటి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయండి



ఆలేరు ఏప్రిల్ 18 (నిజం చెపుతాం)ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరగబోయే బి.ఆర్.ఎస్ పార్టీ 25 సంవత్సరాల పార్టీ ఆవిర్భావ రజతోత్సవ మహాసభ ను విజయవంతం చేయుటకు సన్నాహక సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ ఆలేరు పట్టణ మరియు మండల బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ డి.సి.సి.బి అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి మరియు బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రా రెడ్డిలు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరగబోయే రజతోత్సవ మహాసభ కు దాదాపు 12 వేల మంది హాజరవుతారని ఇక్కడి నుండి కూడా ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై చలో వరంగల్ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీను,పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం,ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ ఆర్.టి.ఏ మెంబర్ పంతం కృష్ణ,మోగులగాని మల్లేశం, బోట్ల పరమేశ్వర్, కుండె సంపత్, దొంతిరి సోమిరెడ్డి,రామ్ నర్సయ్య,గంగదారి సుధీర్, బీదని బాల రాజు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

**-ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 18(నిజం చెపుతాం)అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర జయప్రదం చేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభమైన యాత్ర ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు రాష్ట్రంలో జరుగుతున్నది. యాదాద్రి భువనగిరి జిల్లాకు ఏప్రిల్ 19వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా వికేంద్రంలో ప్రిన్స్ కార్నర్ వద్ద సభ జరుగుతుందని దానికి అధిక సంఖ్యలో జిల్లాలోని మహిళలందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి



నాగమణి,బీ.భావన, యాదమ్మ,కల్పన,అనిత, రామలక్ష్మి,బి జె శ్రీ, షబానా,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల పేర్లు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ...

వలిగొండ ఏప్రిల్ 18 (నిజం చెపుతాం) వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల పేరు నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ పేరు నమోదు చేసుకున్నారు. ఉద్యమకారుల ఫోరానికి సిపిఐ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, గీత పనివారాల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పలుసం స్వామి, చేనేత సహకార సంఘం నాయకుడు వలిగొండ పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, సాయి తదితరులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ వలిగొండ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్, చిలుగూరి సత్తిరెడ్డి, దంతూరి సత్తయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, సీలోజు శ్రీరాములు, కొత్త రామచంద్రు, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా





అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, కళాకారుల జిల్లా అధ్యక్షులు మల్లం వెంకటేశం, కదిరేని స్వామి, కన్నెకంటి శ్రీనివాస్ చారి, ఐటిపాముల పుష్ప, ఎక్కలదేవి శ్రీనివాస్, ఎదురు గట్ల యాదగిరి, సందయ్య, చిన్న యాదగిరి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 70 మంది ఉద్యమకారులు తమకున్న ఆధారాలతో నమోదు చేసుకున్నారు.

# తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ పోస్టర్ ఆవిష్కరించిన సిఐ జి.మన్మధ కుమార్

చౌటుప్పల్,ఏప్రిల్ 18(నిజం చెపుతాం):తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల మరియు వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011 లోని ముఖ్యంశాలకు సంబంధించిన పోస్టర్ ను చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. పిల్లలను కని,పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల పట్ల ప్రేమ,ఆప్యాయత పెంపొందించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులకు ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం,జిల్లా కోశాధికారి దుర్గయ నరసింహారావు,మండల శాఖ అధ్యక్షులు కానుగు వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి గోషిక




లక్ష్మయ్య,ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి, ఎండి ఖలీల్ తదితర సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# కొలనుపాక బ్రిడ్జి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు ఏప్రిల్ 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఆలేరు నుండి కొలనుపాక వెళ్ళే దారిలో ఉన్న బ్రిడ్జి దాటి వెళ్ళే క్రమంలో వర్షాలు కురిసినప్పుడు వాగు పారుతున్న క్రమంలో,గ్రామానికి వెళ్లేటప్పుడు చాలా మంది వాహన దారులు బ్రిడ్జి పై నుండి పడి గాయాలపాలు అవుతున్న క్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బ్రిడ్జి శుక్రవారం నాడు బ్రిడ్జి పనులకు గాను 4 కోట్ల 50 లక్షలతో అలాగే కొలనుపాక నుండి జైన్ మందిరం వరకు రోడ్డు విస్తరణ,సెంట్రల్ లైటింగ్ పనులకు 18 కోట్లతో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



# ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ..

బయ్యారం:ఏప్రిల్.18.(నిజం చెపుతాం)బయ్యారం మండలం చోక్ల తండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చోక్ల తండ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల అకౌంట్ లో బోనస్ డబ్బులు జమ చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల



శ్రీను,బానోత్ రాము,శ్రీను,వల్లాల వెంకన్న, జక్కుల దెవేశ్వరరావు,రంగయ్య,తెజావత్ రాంచంద్ నాయక్,హుస్సేన్,కోండయ్య, సుధాకర్,మంగిలాల్, రవీందర్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,మాజీ ఎంపీ అంజన్ కుమార్ పై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు





చౌటుప్పల్,ఏప్రిల్ 18(నిజం చెపుతాం):భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు బిజెపి నాయకులను తీవ్రమైన పదజాలంతో దుర్భాషలాడిన సంఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మరియు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పై బీజేవైఎం నాయకులు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ మరియు అంజన్ కుమార్ యాదవ్ ల వ్యాఖ్యలపై నిరసన తెలిపి,స్థానిక పోలీస్ స్టేషన్ లో వీరిద్దరి పై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కోట్లాది ప్రజల అభిమాన నాయకుడైన భారత ప్రధాని నరేంద్ర మోడీపై వీరు మాట్లాడిన తీవ్రమైన పదజాలాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యంపై ఏమాత్రం అయినా చిత్తశుద్ధి ఉంటే కనుక అద్దంకి దయాకర్ ను కాంగ్రెస్ ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.స్థాయి మరచి మాట్లాడిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వెంటనే భేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. లేనిపక్షంలో భారతీయ యువ మోర్చా కార్యకర్తల దమ్మేంటో చూపిస్తామని హెచ్చరించారు. హైదరాబాదులో అడుగడుగునా మిమ్మల్ని అడ్డుకోవడానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు మునగాల రాజశేఖర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి చింతపల్లి వినయ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పందుల శరత్,చెన్నగొని శివ, ఓరగంటి భాను, నాగరాజు,ఎల్మ వినయ్ రెడ్డి,దూసరి శివ సాయి మరియు యువ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూవత ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి ప్రాణాల మీదికి తెచ్చుకోకండి

నారాయణపురం ఎస్సై జె. జగన్ సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్18,(నిజం చెపుతాం):యువత ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి డబ్బులు పడగొట్టుకొని ప్రాణాలను మీదికి తెచ్చుకున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో చాలా చూస్తున్నాము.ఈ మధ్యకాలంలో హైదరాబాదులో ఒక విద్యార్థి ఐపీఎల్ బెట్టింగ్ లో లక్ష రూపాయలు పెట్టి ప్రాణాలు పోగొట్టుకున్నాడు.దయచేసి యువత విద్యార్థుల తల్లిదండ్రులు క్రమశిక్షణతో పిల్లలను పెంచాలని వాళ్ల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని బెట్టింగులకు గాని ఇతర చెడు వసనాలకు అలవాటు అయినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని పోలీసు వారు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి తెలిసేలా వారిలో మార్పు వచ్చేలా చేస్తామని ఎస్ఐ జగన్ తెలియజేశారు.



# తమిళనాడు చిదంబరం ఎంపీ పార్లమెంటు సభ్యులు తోల్ తిరుమవళవన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన అంబాల అనిల్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 18: జయశంకర్ భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం, ఒకుశాపురం(సోమనపల్లి) గ్రామానికి చెందిన అంబాల అనిల్ కుమార్ యూత్ యవజన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.విముక్త చిరుతల కచ్చి పార్టీ తెలంగాణ రాష్ట్ర యూత్ యువజన రాష్ట్ర అధ్యక్షుడిగా అంబాల అనిల్ కుమార్ ను లీడర్ తిరుమవళవన్ గురువారం నియమించారు. యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల మీద పోరాడాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధించే దిశగా ముందుకు సాగాలని బహుజన రాజ్యాధికారం సాధించే పోరాటంలో ముందుకు సాగాలని, భారత దేశంలో ప్రజలందరికీ స్వేచ్ఛను సమానత్వాన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే పోరాటంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న సామ్రాజ్యాన్ని నిర్మించడం కోసం ఉద్యమించాలని, తలైవర్ పార్లమెంటు సభ్యులు తోల్ తిరుమవళవన్ సూచించారు. వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జీలుకర శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు అంబాల అనిల్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకం తో యూత్ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు ఇచ్చిన వీసీకె పార్టీ జాతీయ అధ్యక్షులు



తమిళనాడు చిదంబరం ఎంపీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తోల్ తిరుమవళవన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు జై భీమ్ తెలియజేశారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికవ్వడానికి అవకాశం ఇచ్చిన వీసీకె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జీలుకర శ్రీనివాస్ కి అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధించే దిశగా ముందుకు నడుస్తున్న వీసీకె పార్టీ కవి రచయిత సింగర్ ప్రముఖ బహుజన వాగ్గేయకారులు మచ్చ దేవేందర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుపెల్లి ఆనంద్ మరియు వీసీకె పార్టీ కార్యకర్తల అందరికీ పేరుపేరునా ఉద్యమ జై భీములు తెలియజేస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిలతో ముస్లింల నిరసన...

బయ్యారం:ఏప్రిల్. 18.(నిజం చెపుతాం)వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ముస్లింలు,మైనారిటీ సంఘాలు శుక్రవారం శాంతియుత నిరసనలు తెలిపాయి.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు.ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించి సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వక్ఫ్ బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది, దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొంది. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని వారు ఆరోపించారు. సవరించిన వక్ఫ్ చట్టంలోని




అతిపెద్ద నిబంధన ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో, చేర్చడంపై ప్రధానంగా ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ చర్య వలన ముస్లింలు తమ మతాన్ని ఆచరించే స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వారు ఆరోపిస్తున్నారు ఇదే విషయం సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని వారు విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ షరీఫ్, షేక్ బాబా, షేక్ ఖాసిం పీరా, షేక్. జిలాని, షేక్ యాకుబ్ పాషా(మటన్ ), షేక్ యాకుబ్ పాషా(యల్. ఐ. సి ), షబ్బీరుద్దీన్, మహమ్మద్ గౌస్, షేక్ బడా సయ్యద్, మహమ్మద్ సలీం, షేక్ లతీఫ్, సయ్యద్ మౌలా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి

## - రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ - బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు.గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు.భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్‌ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు.గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు.ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అన్నారు.రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూభూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు.తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ...తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం.రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం.పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తూలో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా




వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు.ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారురైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా , ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో , వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు.మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులురైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారుభూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో , జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సా%శీ%స్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరును ప్రశ్నిస్తే తప్పా!

## - గునిగంటి కమలాకర్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18,( నిజం న్యూస్)గిరిజన కుటుంబం నుంచి ఉన్నత చదువు, ప్రజా వైద్యుడిగా పేరుగాంచి,ప్రజా సేవకై ఇంకో అడుగు ముందుకు సాగాలన్న సదుద్దేశంతో, ప్రజా క్షేత్రంలో నిలబడి, ప్రజలకు చేరువై అత్యధిక మెజారిటీ తో గెలిచి, నియోజక వర్గంలో పేరుకుపోయిన అవినీతిని ఏరిపారేస్తున్న వైద్యుడు మన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత.డోర్నకల్ నియోజక వర్గంలో గడిచిన ఈ 16 నెలల అతి తక్కువ కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అభివృద్ధి ప్రదాత మన ఎమ్మెల్యే.చిన్న గూడూరు మండలంలో ఇంత తక్కువ వ్యవధిలోనే మూడున్నర కోట్ల పనులు పూర్తి చేయించిన ఘనత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కే సొంతం.ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా, ప్రజా పాలనలో ప్రజలతో మమేకమైన ప్రజా నాయకుడు.అధోగతి పాలవుతున్న రాష్ట్రాన్ని కుటుంబ పాలనకు విముక్తికై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని స్థాపించి తెలంగాణ ప్రజల కష్టాలను తీరుస్తున్న క్రమం చూస్తుందే కదా.అదే విధంగా మన నియోజక వర్గంలో ప్రతి ఒక్క ఎస్ టి, ఎస్ సి, బి సి, మైనారిటీ వర్గాల ఎదుగుదలే లక్ష్యంగా సేవ చేస్తున్న నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ , సంక్షేమ పథకాల తమ నియోజకవర్గ ప్రజలకు అందించడమే కాకుండా ఎక్కువ శాతం ప్రజలు లబ్ధి పొందేలా ఆయన తీసుకునే చొరవ అభినందనీయం అలాగే నియోజక వర్గ అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలు అహర్నిశలు ప్రజల అభివృద్ధి గురించి పరితపించే విధానం ఆయనని మరింత ప్రజలకు చేరువచేసింది.కార్యకర్తలకు పెద్దదిక్కుతన గెలుపునకు కృషి చేసిన వారికి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఎల్లప్పుడూ అండదండగా ఉంటూ వారికి తోడ్పాటు ఇస్తున్న సందర్భాన్ని మనం చూస్తున్నాం.పార్టీకి సంబంధించిన పాలనకు సంబంధించిన ఏ విషయమైనైనా ప్రజాభిప్రాయ సేకరణ తరువాతే నిర్ణయం తీసుకోవడం అనేది ఆయన కార్యకర్తలకు, ప్రజలకు ఇచ్చే గౌరవం కనిపిస్తుంది.కార్యకర్తలు, మంచి నాయకులుగా ఎదగాలి, ప్రజా ప్రతినిధులుగా అవకాశాన్ని అందుకొని గ్రామ, మండల అభివృద్ధి లో భాగస్వామ్యులు అయ్యేలా, క్రమశిక్షణ గల నాయకులుగా ఉండాలి అనే ఆయన సూచించే విధానం ప్రజల దృష్టిలో గొప్ప స్థానం పొందిన నాయకుడు రామచంద్రునాయక్ .పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సాధారణ కార్యకర్తకు మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఇవ్వడం అనేది, పార్టీ కార్యకర్తలపట్ల ఆయనకు ఉన్న ఆలోచన విధానంను తెలియచేస్తుంది.గతంలో కార్యకర్తలు నాయకులుగా ఎదిగిన సందర్భాన్ని ఎప్పుడైనా మన నియోజక వర్గంలో చూశామా?.. కేవలం కుటుంబ సభ్యులు బంధువులు తప్పా.నియోజక వర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను కార్యకర్తలకు కాంట్రాక్ట్ ఇచ్చే క్రమములో ఎలాంటి కమీషన్ లు తీసుకోకుండా నాణ్యతలో కూడిన పనులు జరిగేలా చూస్తూ కార్యకర్త పక్షాన నిలబడే నేత,గతంలో మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలకు కమీషన్ లేకుండ పనులు అప్పజెప్పడం చూశామా?. కార్యకర్తలకు అండగా నిలబడతాడు అనడానికి ఇదే నిదర్శనం.అవినీతి అనే జబ్బు పట్టిన నియోజక వర్గాన్ని బాగు చేస్తున్న వైద్యుడు.చిన్న గూడూరు మండలంలో ఆకేరు వాగులో సహజ వనరులు అయినటువంటి ఇసుక అన్యాక్రాంతం అవుతూ దోపిడికి గురవుతుంటే, ఇట్టి అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి అనే మీ ఉద్దేశం తో ప్రభుత్వ అధికారులకు పాలన విధానమైన సలహాలు ఇస్తే ఎమ్మెల్యే పై కొంతమంది బి ఆర్ ఎస్ వాళ్లు సోషల్ మీడియా లో వాళ్ళ అక్కసును వెళ్ళబోస్తూ, తప్పుడు ప్రచారం చేస్తున్నారు.వారికి మేము అడుగుతున్న సూటి ప్రశ్న, మీ %దీ=ా% పార్టీ, మీ నాయకులు అక్రమ ఇసుక రవాణా కు మద్దతు ఇస్తున్నారా? . గతంలో మీ నాయకులు అక్రమ ఇసుక రవాణాలో వాటాదారులు కాదా?.మీకు, మీ నాయకులకు మేము చెప్పేది ఏమిటంటే, మీ తప్పుడు ప్రచారాలకు ప్రజలు స్పందించరు అని గ్రహించాలి.నియోజక వర్గ ఎమ్మెల్యే గా, ప్రభుత్వ వీఐపీ గా డా,, రామచంద్రునాయక్ అవినీతి పై తప్పకుండా పోరాడుతారు.ఇంతకుముందు డోర్నకల్ నియోజకవర్గం లోని చిన్న గూడూరు, నరసింహుల పేట అప్పటి ఎమ్మెల్యే రెడ్యానాయక్ చెప్పినట్లు ఇసుక మాఫియా కు అధికారుల యంత్రాంగం నడిచేది. ప్రస్తుతం ఇంకా కొంతమంది అధికారులు ఆ అలవాటు విధానాన్ని ఇంకా మరువడం లేదు. ఇది గమనించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డాక్టర్ రామచంద్రనాయక్ అనేక మార్లు సంబంధించిన అధికారులకు ఇసుక అక్రమంగా తరులుతున్న పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. నిబంధన అనుసరించి టోకెన్ ద్వారా సక్రమమైన పద్ధతిలో ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని సూచించిన అధికారులుపట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజల విజ్ఞప్తి మేరకు, సామాన్య ప్రజలకు ఇసుక సరసమైన ధరలకు అందించేందుకు, ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నిస్తే అది మహా పాపమని కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.అక్రమ ఇసుక రవాణా పై



ఎమ్మెల్యే విధానం పై ప్రజలలో వెల్లువెత్తిన హర్షద్వానాలుప్రభుత్వ విధానం ప్రకారం టోకెన్ సిస్టం ద్వారా, ప్రభుత్వ పనులకు ( ప్రజలకొరకు చెసే కార్యక్రమాలకు) అందించే మీ ఆలోచన వల్ల అక్రమ ఇసుక రవాణా తగ్గడమే కాకుండా..రాత్రి వేళలో అక్రమ ఇసుక రవాణా వల్ల జరిగే ప్రమాదాలకు అడ్డుకట్ట వెయ్యాలి అనే మీ నిర్ణయం గొప్పది.కొంతమంది కావాలని మీ ఆలోచనలను తప్పుగా వక్రీకరించి చెసే దుష్ప్రచారాలను ప్రజలు గా మేము నమ్మడం లేదు.ప్రజలగురించి మంచి ఉద్దేశం ఉన్న మీకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటదని తెలియచేస్తున్నాము.%మీాూ% ఎమ్మెల్యే కు మద్దతుగా పార్టి కార్యకర్తలం. మా కార్యకర్తలకు బలం మా/మన ఎమ్మెల్యే రామచంద్రునాయక్ , మా నాయకుడిపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు అని ఎమ్మెల్యే అభిమానులుగా మరియు పార్టీ కార్యకర్తలుగా హెచ్చరిస్తున్నాము.రామచంద్రునాయక్ అభిమానులు అంటే మంచికి మంచి, చెడుకు చెడు అని గుర్తుచేస్తున్నాము, చెడును ఎదుర్కోవడానికి ఎంతదూరం అయినా ప్రభుత్వ విధానాలకు లోబడి ప్రతిచర్యఉంటుందని మరోసారి గుర్తుచేస్తున్నాము.

# అడవి జంతువులను వేటాడే వ్యక్తిపై కేసు నమోదు



## -బయ్యారం ఫారెస్ట్ రేంజి అధికారి సువర్చల

బయ్యారం:ఏప్రిల్.18.(నిజం చెపుతాం)బయ్యారం రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని, బాలోజిపేట అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడి, ఉచ్చులతో వాటిని చంపి మాంసాన్ని విక్రయించే బాలాజీ పేట గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల శుక్రవారం మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఉమారాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలోని అటవీ జంతువులను వేటాడుతూ, వాటిని చంపి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో, ఈ నెల 17న అటవీ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి వలపన్ని పట్టుకొని అటవి జంతువుల సంరక్షణ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైన అటవి జంతువుల ను, వేటాడి చంపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అడవిని రక్షించి,అడవి జంతువుల సంరక్షణ చేయడంతో పర్యావరణనికి మేలు చేకూరుతుందని, ఎవరు అడవిలోకి వెళ్ళి అడవి జంతువులను చంపే అధికారం లేదని,మానవ మనుగడకు జంతువులు ఎంతో ముఖ్యమో,అడవి సంరక్షణ చేయడం కూడా అంతే ముఖ్యమని ఫారెస్ట్ అధికారుల అన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి...

**- ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ.**



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఇంటి స్థాలాలు డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లు జర్నలిస్టులకు కేటాయించాలిని. ఐ జే యూ. టి యు డబ్ల్యూ జే. యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భూ భారతి కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేయడంతో. ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ. జిల్లా ఉపఅధ్యక్షులు బేతి సతీష్. గంపల శివ కుమార్. సాయిని శ్రీనివాసు. మధరి సురేష్.పిట్టల మదుసుదన్. సృజన్. అఫ్జల్ పాషా. తదితరులు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క. దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ. ఎంపీ బలరాం నాయక్. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ. గార్లకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలిని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రులు ఈ నెల చివరి వారంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు. ఇండ్లు మంజూరు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సేవలు అందించడంలో ముందు ఉండి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తునారు అంటూ జర్నలిస్టుల సేవలను అభినందించారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజల సమస్యలు పరిష్కర%శీ% కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు ఈ కార్య క్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# హిందువులపై అరాచక దాడులను అరికట్టాలి

**- బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా**



మచిలీపట్నం,ఏప్రిల్ 18,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో పశ్చిమ బెంగాల్ లో జరుగుతున్న హింసాకాండలో హిందువులు బలవుతున్నారని,ఈ హింసా కాండను అరికట్టడంలో మమతా బెనర్జీ పూర్తిగా విఫల మయ్యిందని భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ ఆరోపించారు.వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం తరువాత బెంగాల్ రాష్ట్రంలో దౌర్జన్యకాండ పెరిగిందని ఆందోళన వ్యక్తం చేసారు.కొన్ని స్వార్థ పూరిత వర్గాలు హింసాకాండను రెచ్చ గొడుతున్నారని విమర్శించారు.కావాలని హిందూ మతస్థులపై దాడులకు దిగుతూ రక్త పాతం సృష్టిస్తున్నారని ధ్వజ మెత్తారు.రాష్ట్రంలోనీ కొన్ని ప్రాంతాలలో హిందువులు తమ ఇళ్లను వదిలి పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావాలనే ఈ దాడులకు పాల్పడుతున్నారనీ,ఇందులో విద్రోహ శక్తులు కూడా వుండే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు.హిందువులపై జరుగుతున్న అరాచక దాడులను అరికట్టడం లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పూర్తిగా విఫల మయ్యారని దుయ్యబట్టారు.మైనార్టీలపైన ఒక చిన్న దాడి జరుగుతే చాలు రోడ్లు ఎక్కి నానా హంగామా చేసే కుహనా లౌకిక వాదులు ఇప్పుడు నోరు ఎందుకు మెదప లేకపోతున్నారనీ ప్రశ్నించారు.హిందూ మతస్తులవి ప్రాణాలు కావా అని నిలదీశారు.వక్ఫ్ బిల్లుపై అభ్యంతరాలు ఉంటే ప్రజాసామ్య యుతంగా నిరసనలు తెలియ చేయ వచ్చునని,కానీ కావాలని హిందూ మతస్తులపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంలో కమ్యూనిస్టు పార్టీలు ద్వంద వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ హిందువులకు వ్యతిరేకంగానే వుంటుందని,ఆ పార్టీకి ఓటు బ్యాంకు రాజకీయాలు ప్రధానమని మండి పడ్డారు.బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న అరాచకాలను కేంద్రం అడ్డుకోవాలని కోరారు.ఈ విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...

**- కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి**

**- ఏప్రిల్ 24 న జిల్లా స్థాయి సదస్సు**

**- జిల్లా కార్మిక సంఘాల పిలుపు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18,( నిజం న్యూస్)కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం మే 20న జరిగే దేశ వ్యాపిత సమ్మెను విజయవంతం చేసేందుకు ఈ నెల 24న జిల్లాస్థాయి సదస్సును నిర్వహించాలని ఆల్ ట్రేడ్ యూనియన్ల జిల్లా స్థాయి ఉమ్మడి సమావేశం పిలుపునిచ్చింది. గురువారం స్థానిక బట్టు అంజయ్య భవనంలో జరిగిన ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటియుసి, టియుసిఐ, సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు, ఐఫ్టియు, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పర్వతం కోటేష్, కొత్తపల్లి రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ సిఐటియు కార్యదర్శి కుంట ఉపేందర్, ఐఎఫ్టియు కార్యదర్శి శివారపు శ్రీధర్, టియుసిఐ జిల్లా కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం లు మాట్లాడుతూ,కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్‌లను తీసుకవచ్చి, అమలుకుపూనుకోబోతున్నదని విమర్శించారు. లేబర్ కోడ్‌లు అమలు జరిగితే బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులు వచ్చి, కార్మికులు బానిసలుగా మారనున్నారని ఈలాంటి దుర్మార్గమైన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశవ్యాప్త సమ్మెను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సమ్మె సన్నాహాల్లో భాగంగా ఈ నెల 24న జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాధం భవనంలో జిల్లా సదస్సు జరుగుతుందని రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఫ్టియు జిల్లా నాయకులు పాపయ్య, బాలమల్లు, సిఐటియు జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి, తోట శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వెలుగు శ్రావణ్, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# బందరులో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

మచిలీపట్నం, ఏప్రిల్ 18,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి.పట్టణంలోని చర్చి లలో ప్రత్యేక మైన ప్రార్థనలు నిర్వహించారు.వేలాదిమంది క్రైస్తవులు ప్రార్థనా మందిరాలు కు తరలి వచ్చి ప్రార్థనలు చేసారు.అలాగే గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని పట్టణంలో క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు.ప్రార్థనా మందిరాలలో మతగురువులు గుడ్ ఫ్రైడే విశిష్టత గురించి చక్కగా వివరించారు.జీసస్ బోధనల్లో ఉన్న గొప్పతనాన్ని తెలియ చెప్పారు.ప్రేమ,దయ, శాంతం వంటివి మానవుల్లో ఎప్పుడూ వుండాలని జీసస్ తెలియజేసారని వివరించారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్నారు.అలాగే జనసేనా పార్టీ బందరు అసెంబ్లీ ఇన్చార్జి బండి రామకృష్ణ శాంతి ర్యాలీలో పాల్గొన్నారు.



# దేశంలోనే రోల్‌మోడల్‌గా 'భూ భారతి' చట్టం నిలవనుంది

**- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 18,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో భూ భారతి చట్టం క్రింద శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం పైలట్ ప్రాజెక్టు ఎంపిక కాగా నేడు వెంకటాపురం మండల పరిధిలోని రైతులకు భూ భారతి చట్టం పై నిర్వహించే రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమంలో రెవిన్యూ గృహ నిర్మాణాల ఐ,పి ఆర్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , అటవి పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీమతి కొండా సురేఖ స్థానిక శాసనసభ్యురాలు రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) గార్లతో కలిసి పాల్గొన్న మహబూబబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.తొలుత ములుగు గట్టమ్మ తల్లి దగ్గర నుంచి వెంకటాపురం గ్రామం వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ లో మంత్రులతో కలిసి ఎంపీ బలరాంనాయక్పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం,భూ భారతి చట్టం పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలి.భూ భారతి చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను సరళమైన భాషలో ప్రజలకు వివరించాలి.గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో చాలా పొరపాట్లు జరిగాయి.ధరణిని అడ్డంపెట్టుకొని గత పాలకులు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారు.ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి.తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి 2025 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినట్లు బలరాం నాయక్ తెలిపారు.భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వానికి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు ,శ్రీకేఆర్నాగరాజు ,ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణ , జిల్లా కలెక్టర్ దివాకర్ , అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఒక్కరోజురిలే నిరాహార దీక్ష

**- పలువురు ప్రజా సంఘాలు రాజకీయపార్టీలు నాయకులు సంఘీభావం**



ఆదోనిహఏప్రిల్ 18 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) ఆదోని నియోజవర్గం అభివృద్ధిలోహవింతో వెనకబడిందని ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోవడంలేదని అనేక అభివృద్ధి పనులు జరగడంలేదని ముఖ్యంగా మెడికల్ కాలేజి నిర్మాణం పూర్తి చేసి రాబోవు విద్య సంవత్సరంలో కళాశాలలో అడ్మిషన్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులు వెంటనే చేపట్టి నిర్మాణం పూర్తి చేసి షాపులను లబ్ధిదారులకు అప్పగించాలని వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులకు ఉపాధి అవకశాలు కల్పించి భూ కబ్జాలకు పాల్పడుతూ అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమంగా జరుగుతున్న రేషన్ మాఫియా వంటి అనేక సమస్యలతో ప్రజలు విసిగిపోతున్నారని అందుకే ఒక్క రోజు రిలే నిరాహారదీక్ష దీక్ష చేపట్టినట్లు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్హకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ తెలిపారు పట్టణంలో ఉన్న వీరశైవ సంఘం, మరియు కన్నడ సంఘం తో పాటు పలువురు రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు .వీరశైవులు మాట్లాడుతూ ముఖ్యంగా వీరశైవులను ఓబీసీ లో చేర్చే విధంగా పోరాటం చేయాలని మరియు కొన్ని స్థానిక సమస్యల ను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది రానున్న రోజులలో వాటిపై ప్రత్యేకంగా పోరాటం చేస్తానని దేవిశెట్టి ప్రకాష్ హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వీరశైవ యువజన సంఘం మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్ బాబు కన్నె జగదీష్ ఆకుల రాజేష్ ఆనంద్ బసవరాజ్ దినేష్ మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ జిల్లా కార్యదర్శి ఎం శంకర్ జిల్లా కోఆర్డినేటర్ గోవింద మీడియా కోఆర్డినేటర్ కన్య రాజశేఖర్ సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది పాల్గొన్నారు

# 200 రూపాయల నోటు కోసం బుర్ర బద్దలు కొట్టిన కిరాణా వ్యాపారి







కాకినాడ,ఏప్రిల్,18 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ జన చైతన్య లేవట్లు గాంధీ బొమ్మ కాలనీ చెందిన జనిపల్లి శ్రీను పై అగ్రకులాహంకారి కిరాణా కొట్టు వ్యాపారి గురువారం మధ్యాహ్నం దాడి చేయించడం జరిగింది. జరిగిన సంఘటన తెలుసుకున్నసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ జనిపల్లి శ్రీను పరామర్శించడం జరిగింది. శుక్రవారం ఉదయం స్థానిక ఇంద్ర పాలెం పోలీస్ స్టేషన్ వద్ద శీను కుటుంబం, కాలనీ నివాసుల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేయడం జరిగింది. అగ్రకులంకారి కిరాణా కొట్టు వ్యాపారిని, తన అనుచరుడు తక్షణమే అరెస్టు చేయాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని నినాదాలు చేయడం జరిగింది. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జన చైతన్య లేఔట్ కాలనీకి చెందిన జనిపల్లిశ్రీను జీవన వృత్తి కాగితాలు, ప్లాస్టిక్ బాటిల్, పనికిరాని వస్తువులను అమ్ముకోవడం, వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందని, శ్రీను బుధవారం మధ్యాహ్నం జన చైతన్య లేఔట్ కాలనీకి చెందిన లక్ష్మి కిరాణా షాప్ వద్దకు ఎప్పటిలాగే వెళ్లి షాపు యజమాని భార్యకు 500 రూపాయలు నోటు ఇచ్చి కొన్ని వస్తువులకు కొనుగోలు చేయడం జరిగిందని, మిగిలిన చిల్లరిలో 200 రూపాయల నోటు, చిల్లర ఇవ్వడం జరిగిందని, 200 రూపాయల నోటికి ఇంక్ అంటుకోవడంతో ఆ నోటు ను ఏ షాపు వారు తీసుకోకపోవడంతో తిరిగి ఇచ్చిన షాపు వద్దకే వచ్చి ఈ రెండు వందల రూపాయలు నోటుకు బదులు ఇంకొక నోటు మార్చాలని ఈ నోటు షాపు వారు తీసుకోవడం లేదని షాపు యజమానిని అడగడంతో నోటు మేము ఇవ్వలేదని, బుకాయించడంతో నోటు మార్చి ఇచ్చేవరకు నేను ఇక్కడ నుండి వెళ్ళనని ఇక్కడే కూర్చుంటాను అనడంతో జనపల్లి శ్రీను తక్కువ వాడిగా చులకనగా చూస్తూ కాలర్ పట్టుకుని జరిగిందని, విడిపించుకునే ప్రయత్నం చేసిన షాపు యజమాని తన అనుచరుడు ఫోన్ చేసి రప్పించి శ్రీనును కర్రలతో చేతిపై కొట్టించి బుర్ర బద్దలు కొట్టించాడు, అడ్డుకున్న మోషే పై దాడి చేయించడం జరిగిందని, జరిగిన సంఘటన తెలుసుకున్న కుటుంబీకులు జనిపల్లి శ్రీనును ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారని తలపై 10 కుట్లు పడ్డాయని, చెయ్యి స్ప్రెల్లింగ్ అయిందని, జరిగిన సంఘటనను సిపిఐ గాతీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి సంఘటనలు పునృతం కాకుండా శ్రీను పై దాడి చేయించిన అగ్ర కులాహంకారిపై, వారి అనుచరుడు పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నాలో జనిపల్లి అప్పన్న, సూరి, ధర్మవరపు నాని, రాజ్ కుమార్, జనిపల్లి సురేష్, కట్ల రాజు, శివ, కే. ముత్యాలు, రమణమ్మ, ధర్మవరపు కుమారి, దుర్గా, అనంత, లవ కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భావనారాయణ స్వామి నూతన రథ నిర్మాణ పనులు పరిశీలించిన బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వారికి నూతన రథం నిర్మాణం పనులను పరిశీలించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.... ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేసి, నూతన రథం విషయంలో ఎల్లవేళలా తన పూర్తి సహకారం ఉంటుందని, అలాగే ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేంద్ర వర్మ రాజుతోపాటు పలువురు కమిటీ సభ్యులు, అధికారులు, కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# వెల్దండలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ సదస్సు



వెల్దండ (నిజం చెప్పుతాం) ఏప్రిల్ 18: వెల్దండ మండలంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కృష్ణ గౌడ్, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ రెడ్డి, ఈ కార్యక్రమానికి విచ్చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీల సభ్యత్వం విషయంపై అలాగే ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి చర్చించడం జరిగింది రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి , ఎంపిటిసి ఎన్నికల గురించి మాట్లాడడం జరిగింది,రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ వెల్దండ మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. బిజెపి పార్టీ నాయకులు నిరంతరం ప్రజలలో ఉండే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ఇచ్చిన కార్యక్రమములు చేస్తూ ఉంటేనే పార్టీ గుర్తించే రానన్న రోజుల్లో పార్టీకి మంచి పేరు వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేయడం జరిగింది.

# వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకుస్తూఎమ్మార్వోకి వినతి పత్రం



తంగళ్లపల్లి, ఏప్రిల్ 18, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ హామీద్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చినటు వంటి వక్ఫ్ బోర్డు బిల్లును తిరస్కరిస్తూ వెంటనే రద్దు చేయాలని ముస్లింలు అంధరు కలిసి తంగళ్ళపల్లి మండల ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మదీనా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి కాసిం తాడూర్ అధ్యక్షుడు ఎండి ఖాన్, సారంపల్లి అధ్యక్షుడు హనీఫ్, ఖాసిం, ఇమామ్, గౌస్ ఉద్దీన్, మౌలానా, అక్రమ్ రాజా, జానీ, సలీం, హైదర్ బాబా, మహమూద్, ఖాలీద్, సలీం, ఉస్మాన్, మండల ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..



వెల్దండ (నిజం చెపుతాం) ఏప్రిల్ 18: వెల్దండ మండలం గుండాల గ్రామంలో ఎంబి నజరేత్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను పాస్టర్ జోసఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మానవుల పాప పరిహారార్థం ఏసుక్రీస్తు సిలువ వేయబడి శిలువపై ఆయన శ్రమలు అనుభవిస్తూ పలికిన ఏడు మాటలు ధ్యానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘస్తులు మున్నా, శ్యామ్ సన్, పీటర్, ప్రసాద్, యాదగిరి, రవికుమార్, సంధ్య, మీనా, బాలకిస్టమ్మా, రాణి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ సామ్యేల్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను




తంగళ్లపల్లి ఏప్రిల్ 18, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం జిల్లెళ్ల క్రాసింగ్‌లో గల క్రీస్తు విశ్వాస సహవాస సంఘం (చేర్చి) లో స్థానిక సంఘ కాపరి పాస్టర్ సామ్యేల్ గారి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు సిలువ వేయబడినప్పుడు సిలువలో పలికిన ఏడు మాటలను జ్ఞానపకం చేసుకుంటూ ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ సామ్యాల్ మాట్లాడుతూ, యేసుప్రభువుల వారు రెండు వేల సంవత్సరాల క్రితం సిలువ వేయబడి సిలువలో మరణించిన రోజును గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం) గా క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారాని తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా సంఘ పెద్దలు, పరిచారకులు, సంఘస్తులు సుమారు 300 వందల మంది క్రైస్తవులు పాల్గొని అయనను ఆరాధించారు.

# వ్యాయామం పోలీసులకు ఆత్మ రక్షణ కవచం..





**- వ్యాయామం పోలీసులకు ఆత్మ రక్షఆరోగ్యంగా ఉంటేనే శాంతి భద్రతలు సాధ్యం**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 18 (నిజం చెపుతాం)వ్యాయామం పోలీసులకు ఆత్మ రక్షణ కవచంగా ఉ ంటుందని ప్రతి ఒక్కరు ప్రతిరోజు వీలున్న సమయంలో వ్యాయామం చేయడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శుక్రవారం రోజు జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతనంగా వ్యాయామ శాలను రావుల గిరిధర్ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని వివిధ పోలీసుశాఖలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు వ్యాయామం చేశారు, వ్యాయామంలో ముఖ్యమైన పరికరాలు ప్రస్తుతం అందుబాటులో లేకపోయినప్పటికీ త్వరలోనే జిల్లా సాయుధ దళం కార్యాలయంలో అధునాతన వ్యాయామ పరికరాలు పరికరాలతో జిల్లాలోని పోలీసులు ఉదయం సాయంత్రం వేళల్లో వ్యాయామం చేసి ఆరోగ్యంగా ఆరోగ్యవంతమైన పోలీసుగా ప్రజలకు భరోసా కల్పిస్తూ బాధ్యతగా నిలువాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. వ్యాయామం లేని మానవుడు ఈ సమాజంలో అనేక రోగాల బారిన పడుతూ చిన్నతనంలోనే షుగర్ బీపీ, థైరాయిడ్, రకరకాల వ్యాధులతో మానవుని జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరు వ్యాయామం పైన శ్రద్ధ పెట్టాలని ఎస్పి సూచించారు, పోలీసులతో పాటు సామాన్య ప్రజలు కూడా తమకు అందుబాటులో ఉన్న పరికరాలతో పాటు మార్నింగ్ వాకింగ్ ఈవెనింగ్ వాకింగ్ ముఖ్యమని అన్నారు, అంతేకాక మహిళలకు ప్రధానంగా ఆత్మ రక్షణ విద్య ఎంతో దోహదపడుతుందని మహిళలు చిన్ననాటి నుంచే కరాటే శిక్షణలో శిక్షణ పొందుతూ ఆత్మరక్షణ విద్యలు నిష్ణాతులై ఉండాలని శత్రువులను ఎదుర్కోవడానికి ఆత్మరక్షణ విద్య మహిళలకు ఎంతో దోహదపడుతుందని ఎస్పీ అన్నారు, తొందర్లోనే వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు అందుబాటులో ఉంటాయని ఏఆర్ పోలీసులతోపాటు సివిల్ పోలీసులు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు, ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, మగ్దూం భారీ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ణ కవచం..

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి..



ఇల్లంతకుంట ఏపీర్ల్ 18(నిజం చెపుతాం ) రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బకాయిలు గత 4 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొత్తం బకాయిలు ఒకేసారి విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయకపోవడం సరికాదని, వెంటనే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బండారి చందు గౌడ్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోఫీజురీయింబర్స్మెంట్ కింద దాదాపు రూ.10,000 కోట్లు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, విద్యాసంవత్సరాలకు సంబంధించిన ఫీజు బకాయిలు గత ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయని, విద్యాసంవత్సరం పూర్తి అయిన విద్యార్థులు ధ్రువపత్రాలకోసం కళాశాలలకు వెళ్తే యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే ధ్రువపత్రాలు ఇస్తామంటూ చెపుతున్నాయని దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టే పరిస్థితి ఉన్నదని, గ్రామీణ ప్రాంత కళాశాలల యాజమాన్యాలు సైతం ఫీజు బకాయిలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు.సిబ్బందికి జీతాలు ఇవ్వలేనీ పరిస్థితి ఉందని,ఇంటర్ నుంచి ఇంజనీరింగ్ వరకు మూడేళ్లుగా రీయింబర్స్మెంట్ కింద చెల్లింపులు చేయకుండా కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు బిఆర్ఎస్ ని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని కాంగ్రెస్ కూడా ఫీజు రీయింబర్స్మెంట్ పై దాటవేస్తూ పాతవి, కొత్తవి అంటూ మాట్లాడటం సరికాదని పాత వాటికి సంబంధించి చర్చిద్దామని వాటిని వన్ టైం సెటిల్మెంట్ చేసుకోవాలని సీఎం మాట్లాడడం సరికాదని వన్ టైం సెటిల్మెంట్ అంటే కొంతమంది విద్యార్థులకే మేలు జరుగుతుందని మిగతా విద్యార్థుల డబ్బులు ఎవరు చెల్లిస్తారని ఎన్నికల్లో గెలిచాక వెంటనే మొత్తం నిధులు విడుదల చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మొత్తం ఒకటేసారి విడుదల చేయాలని లేనిపక్షంలో అసెంబ్లీ సమావేశాలను సైతం అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

# నిరుపేదల కుటుంబాలకు వరం సన్న బియ్యం పథకం

**- రాష్ట్ర పిషరిస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్:**



తంగళ్లపల్లి, ఏప్రిల్ 18, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ గంగా భవాని కళ్యాణ మహోత్సవానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర పీషరిష్ కార్పొరేషన్ చైర్మన్ ఘనంగా స్వాగతం పలికిన నేతలు, అనంతరం తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) ఇంటికి వెళ్లి భోజనం చేసినా మెట్టు సాయి కుమార్. ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ ని శాలవుతో సన్మానించిన చోటు దంపతులు. నిరు పేధల కుటుంబాలకు సన్న బియ్యమ్ పథకం వరంగా అంధింధని, సిఎం రేవంత్ రెడ్డి పేధోళ్ల పెద్ద కొడుకు అయ్యిండనీ అయన అన్నారు. అయన వెంట పలువూరు కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు, మహిళలు వున్నారు.

# మా బతుకులు ఇంతేనా ....కలెక్టర్ సార్...

**- 20 సంవత్సరాల గడుస్తున్న... మా తలరాతలు మారలే.**

**- వెంపటి వీధిలో సిసి రోడ్ నిర్మాణం, తుంగతుర్తి మెయిన్ రోడ్డు పై - డ్రైనేజీకి నిధులు మంజూరు చేయాలని ప్రజల డిమాండ్.**

**- అధికారుల ప్రత్యేక పాలనలో.. పడకేసిన అభివృద్ధి పనులు.**



తుంగతుర్తి ఏప్రిల్ 18 నిజం చెపుతాంగడిచిన 20 సంవత్సరాలు గా, ప్రజా ప్రతినిధులు మారుతున్న.. ప్రభుత్వ అధికారులు వస్తూ, ప్రత్యేక పాలన అధికారులు ఉన్నప్పటికీ తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న డ్రైనేజీ కంపు, మరొక ప్రక్కన వెంపటిలో గడిచిన 20 సంవత్సరాలకు పైగా వీధిలో గత సిసి రోడ్డు నిర్మాణం పూర్తిగా శిధిలమై, పూర్తిస్థాయిలో డ్రైనేజీ లేకపోవడంతో అభివృద్ధి కోసం నిధులు రాకపోవడంతో నూతనంగా పనులు చేపట్టకపోవడం మా బతుకులు ఇంతేనా అన్నట్లు వీధి ప్రజలు ప్రతిరోజు అనునిత్యం కష్టాలతో సతమతమవుతున్నారు. వెంపటి వీధిలో గడిచిన కొన్ని సంవత్సరాలుగా సిసి రోడ్డు నిర్మాణం కనీసం డ్రైనేజీ కూడా లేకపోవడంతో ఈ ప్రాంతంలో తుంగతుర్తి మండలంలో మొట్టమొదటిసారిగా డెంగ్యూ కేసు కూడా నమోదు కావడం జరిగింది. మండలంలో ఎన్నికలు వచ్చినప్పుడు ఎప్పటికప్పుడు వాగ్దానాలు చేస్తూ ప్రజా ప్రతినిధులు గెలుస్తూ నన్ను చూసి సిగ్గుతో స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు వెళ్ళిపోతున్నారు. మండలంలోని వెంపటి గ్రామంలో ఎంతోమంది ఉన్నతమైన ఉద్యోగస్తులు, ఎన్నారైలు ఉన్నప్పటికీ, ప్రజాప్రతినిధులు రొయ్యు... రొయ్యుమంటూ పూతలు పెట్టుకుంటూ నా పక్కనుండి వెళ్తూ . ఛీ అంటూ... చూసి వెళ్తున్నారు. నా అందం మారటం లేదని ఎక్కెక్కి ఏడుస్తున్నాను . ప్రస్తుతం ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద కోట్ల రూపాయలు. మంజూరైనప్పటికీ నిధుల కొరత అని చెప్పుకుంటూ దాటవేస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికపై వెంపటిలో సీసీ రోడ్డు, డ్రైనేజీ, తుంగతుర్తి లో మెయిన్ రోడ్డుపై డ్రైనేజీ, తుంగతుర్తి ప్రభుత్వ దావకాన పక్క సందులో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గడిచిన 20 సంవత్సరాలుగా కష్టాలు... పడుతున్నాందేశ బోయిన హరీష్ యాదవ్ (వెంపటి )ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీకి అడుపోదడుపు నిధులు వస్తున్నాయి. అయినప్పటికీ మా వీధి పరిస్థితి అనునిత్యం దారుణంగా మారింది. గత ప్రభుత్వం పట్టించుకోలేదు, ఈ ప్రభుత్వంలోనైనా పనులు సాగాలని కోరుకుంటూ, ఒకపక్క మురికి కంపు, మరొక ప్రక్క దోమలతో విధివాసులు బాధపడుతున్నాం. గతంలో ఈ ప్రాంతంలో డెంగ్యూ కేసు నమోదు అయింది. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, ప్రత్యేక నిధులు కేటాయించి నూతనంగా సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టాలని కోరుతున్నాము

# భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్**




తుంగతుర్తి ఏప్రిల్ 18 నిజం చెపుతాంరాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగాన్ని మార్చడం కోసం కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తుందన్నారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్ము జోహార్, కోరుకొప్పుల నరేష్ గౌడ్, బొంకూరి రంజిత్,కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్, చిరంజీవి,వెంపటి మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ నర్సయ్య,జిల్లా నాయకులు కొండ వెంకన్న,కలకోట్ల మల్లేష్, మారగాని వెంకటయ్య, దేవరపు రమేష్, చెడే అంబేద్కర్,మంగళపల్లి నాగరాజు, మూరగుండ్ల వీరయ్య,బొంకూరీ నాగయ్య, బొంకురి రమేష్,సుమన్, పులుగుజ్జ నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేలు



తిరుమలగిరి నిజం చెపుతాం ఏప్రిల్ 18 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలో తాటిపాముల గ్రామ పంచాయతీ శ్రీరామ్ తండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధరావత్ రాజు గారు గత కొద్ది క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి మీకుటుంబానికి అండగా ఉంటామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చెప్పారు ఈ కార్యక్రమంలో తాటిపాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సి ఎస్ ఐ పెద్ద చర్చిలోగుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ ఏప్రిల్ 18 నిజం చెపుతాం న్యూస్ శుభ సందర్భంగా తిలక్నగర్ సిఎస్ఐ పెద్ద చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు వాక్యములు బోధించి 1000 మందికి పైగా క్రిస్టియన్ సోదరులకు ఉపవాసంతో ఉన్నవారికి సిఎస్ఐ సంఘం తరపున భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది తిలక్ నగర్ సిఎస్ఐ పెద్ద చర్చిలో గుడ్ ఫ్రైడే శుభ సందర్భంగా పాస్టర్ కోసం ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సిలువ వేయబడిన వాక్యమును బోధించి ఏసుక్రీస్తు త్యాగాన్ని మరువలేదని బోధించారు తదనంతరం సిఎస్ఐ సంఘం తరపున ఉపవాసంతో ఉన్నవారికి 1000 కి మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేశారులి ఇట్టి కార్యక్రమంలోపాస్టర్ ఫ్రాంక్లిన్ సెక్రటరీ కోల్లపూడి పద్మ ట్రెజరర్ కోలపుడి జ్యోతి యోహానుపెద్దలు జాన్ రత్నం కోలపూడి కళ్యాణ్ దగ్గుపాటి సతీష్. సాధనాల సుదర్శనం. కుడుముల ఏలియా. గోలి సైదులు. కోల్లపూడి జాన్ వెస్లీ. రవి రమేష్. ప్రేమ్ చందు. మామిడి అశోక్. విజయ్ రాణి. మణి కుమారి. కాంతమ్మ. రోజమ్మ. శ్రీవిద్య. పద్మ. రత్తమ్మ. నిర్మల. రాణి. విజయ. సుబ్బు. జయమ్మ. మమతజ్ఞానమ్మ అంతోనమ్మ. కరుణమ్మ ఇంకా చాలామంది మహిళలు యువకులు పెద్దలు పాల్గొన్నారు

# రైస్ మిల్లులో పనిచేసే కార్మికులు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసిన కార్మిక సంఘాలు



హుజూర్ నగర్ ఏప్రిల్ 18 నిజం చెపుతాం న్యూస్ఈనాడు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు పనిచేసే దినకూలి రేట్లు పెంచాలని అందుకు రైసుమిలు యాజమాన్ స్పందించి రోజువారి కూలీ 600 రూపాయలు పైగా పెంచాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్ శీతల రోషపతి కోరినారు హుజూర్నగర్ లో రైస్ మిల్లర్ అసోసియేషన్ భవన్లో కార్మిక సంఘాలు మిల్లర్స్ జాయింట్ చర్చలు జరిగినాయి గతంలో రోజుకూలికార్మిక సంఘాలు500/రూ లు మీద 700 రూపాయలు ఇవ్వాలని కోరినారు ఇరువురి చర్చలు అనంతరం యాజమాన్యం 530/ రూపాయలు పెంచుటకు ఉన్న వేతనంపై 30/బిరూ పెంచుతామని అనడంతో కార్మిక సంఘాలు కార్మికులు ఉన్న వేతనం రోజు 600/బిరూ,ల పైగా పెంచాలని కోరారు అనంతరం చర్చలు ఆదివారంకి వాయిదా పడ్డాయని రోషపతి తెలిపినాను ఈ అగ్రిమెంట్ గత సం 2024 డిసెంబర్ 31 తోటి రెండు సంవత్సరపు ఒకసారి జరిగేది అయిపోయినందున చర్చించుకోవడం జరుగుతున్నది. యాజమాన్య స్పందించి ఆదివారం జరిగు చర్చల్లో రోజువారి వేతనంతో పాటు అలవెన్సులు ప్రమాద బీమా గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరినారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసరావు గజ్జి ప్రభాకర్ గెల్లి అప్పారావు ఓరుగంటి నాగేశ్వరావు ఈగ కోటేశ్వరరావు శ్రీనివాసరావు కార్మికుల నుంచి శీతల రోషపతి టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన ఎంకన్న యాదవ్ యూనియన్ అధ్యక్షురాలు సాములు కోటమ్మ అమరవారపు స్వరూప మున్ని వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

# బూరుగడ్డ దేవాలయంలో గోమాత పూజ కార్యక్రమం



హుజూర్ నగర్ ఏప్రిల్ 18 నిజం చెపుతాం న్యూస్శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగునుశుక్రవారం సందర్భంగా ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది, ఈరోజు గోపూజ కు సహకరించిన భక్తులు ములుగు భాస్కర్ ధర్మపత్ని వీణా దంపతులు యూఎస్ఏ వాస్తవ్యులు, ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు గూడుపు నాగలింగం, చంద్రయ్య, అంజయ్య, అచ్చాలు, వీరబాబు, బ్రహ్మం, వెంకటనారాయణ సత్యనారాయణ, సైదులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు అనసూర్యమ్మ, పుష్ప, సావిత్రమ్మ, అంజమ్మ, నవ్య, పద్మ, పల్లవి, వీర కుమారి, మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

# రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి యాప్ ను సిపిఐ స్వాగతిస్తోంది

**- సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు**




గరిడేపల్లి ఏప్రిల్ 18 (నిజం చెపుతాం) ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం చేసే చట్టాలను అధికారులు నిజాయితీ తో అమలు చేస్తేనే భూ భారతి తో సహా ఏ చట్టం అయినా విజయవంతం గా అమలు అవుతుందని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం రోజు గడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం అని ధరణి యాప్ ను తీసుకొచ్చి రెవెన్యూ అధికారులకు విశేష అధికారాలను ఇస్తే వారికి ఇష్టం వచ్చిన విధంగా ధరణి యాప్ లో పట్టేదారుల పేర్లను మార్పులు చేర్పులు చేసి రైతులతో ఆటలు ఆడుకున్నారని, ధరణి యాప్ కారణంగా అనేక మంది రైతులు భూములు కోల్పోయి ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, రెవిన్యూ అధికారులు, అప్పటి వీఆర్వో లు తమ అక్రమ సంపాదన కోసం సర్వే నెంబర్లలో వున్న విస్తీర్ణం కూడా, పెంచి పట్టాలు ఇచ్చినారని, సర్వే నెంబర్లలో భూమి తక్కువ, పట్టేదారులు ఎక్కువగా వున్నారని, వాటన్నిటిని సరి చేయాలని, పైసలు ఇచ్చిన వారికి, తమకిష్టం వచ్చిన విదంగా దొంగ పట్టాలు చేయటం వలన, పొజిషన్ పై వున్నా పట్టా లేకుండా చాలా మంది రైతులు పోయినారని వాటన్నిటిని సరి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూభారతి యాప్, గత ప్రభుత్వ ధరణి యాప్ మాదిరిగా కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి చరిత్ర లో నిలిచి పోయే విదంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, షైక్ నబిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సతీష్ మ్యూజిక్ అకాడమీ కీ డప్పులు బహుకరించిన మద్దెమడుగు సైదులు



గరిడేపల్లి ఏప్రిల్ 18 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీకీ మండల కేంద్రంలోని పొనుగోడు గ్రామానికి చెందిన క్రీ,, శే,, మద్దెమడుగు గురవయ్య జ్ఞాపకర్థంనా అయన కుమారుడు మద్దెమడుగు సైదులు శోభ దంపతులు 15వేల రూపాయలు విలువైన 20డప్పులను సతీష్ మ్యూజిక్ అకాడమీ వారికీ అందజేశారు. కళారంగంలో పురుషులకు దీటుగా రాణిస్తున్న మహిళలను మద్దెమడుగు సైదులు అభినందించారు. సతీష్ మ్యూజిక్ అకాడమీ వారికీ ఎల్లపుడు సహాయ సహకారాలు అందిస్తున్న మద్దెమడుగు సైదులు నీ డాక్టరేట్ పొందిన సందర్భంగా బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టపల్లి రజక సత్రం ఆధ్వర్యంలో మహా అన్నదానం



హుజూర్ నగర్ ఏప్రిల్ 18 నిజం చెపుతాం న్యూస్ మట్టపల్లి రజక సత్రం కమిటి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహా స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మే 11 న మహా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయ భవనం లో మట్టపల్లి రజక సత్రం కమిటి సమావేశం జరిగింది. అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రజక సత్రం కమిటి సభ్యులు మాట్లాడుతూమే 11 న జరనున్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి కళ్యాణం లో అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. సత్రం అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలతో పాటు మట్టపల్లి రజక సత్రం కమిటి కి సంబంధం లేని దాసరాజు నారాయణ అనే వ్యక్తి సత్రం అభివృద్ధి మరియు అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని డూప్లికేట్ రసీదు పుస్తకాలు ముద్రించుకొని మన రజక కులస్తులనే కాకుండా మిగతా కులాల వారిని వద్ద కూడా చందాల పేరుతో అక్రమ వసూళ్ళు చేస్తున్నారన్న విషయం కమిటి దృష్టికి రావడంతో అతని పై మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో కమిటి సభ్యులు పిర్యాదు చేశామన్నారు. రజక కులస్తులందరూ ఇట్టి విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో రజక సత్రం కమిటి గౌరవ అధ్యక్షులు సట్టు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య, గౌరవ సలహా దారులు పొనుగోటి కోటయ్య, కోశాధికారి దగ్గి గురువర్మ, సబ్యులు ఉల్లెందుల రమణయ్య, దూదిగాని పిచ్చయ్య, పొనుగోటి రంగా, గూడెపు నాగలింగం, వడ్లానపు శ్రీనివాస్, కొమర్రాజు అంజి, గండారపు వీరయ్య , కొమర్రాజు నాగయ్య, ఇందిరాల కళమ్మ, చిత్తలూరి సునీత, తదితరులు పాల్గొన్నారు.

# చిమిర్యాల వేదాద్రి పేపర్ ఇండస్ట్రీలో అగ్ని ప్రమాదాలపై అవగాహన




కోదాడ, ఏప్రిల్ 18 (నిజం చెపుతాం)అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపకాధికారి ఎం శ్రీనివాసరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కోదాడ మండలం పరిధిలోని చిమిర్యాల వేదాద్రి పేపర్ ఇండస్ట్రీ లో అగ్ని ప్రమాదాలపై నివారణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదాద్రి పేపర్ ఇండస్ట్రీలో పనిచేస్తున్న సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డెమో ద్వారా చూపించడం జరిగింది. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు విలువైన వస్తువుల గురించి సమయాన్ని వృధా చేసుకోకుండా వాటి కొరకై తిరిగి లోనికి ప్రవేశించరాదని తెలిపారు. విద్యుత్ పరికరాలకు నిప్పు అంటుకున్నప్పుడు నీళ్లతో ఆర్పవద్దని దీని వల్ల కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయం కలగవచ్చునని తెలిపారు. అలాకాకుండా వెంటనే కరెంటును ఆఫ్ చేయాలని తెలిపారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే పట్టణ అగ్నిమాపక కేంద్రానికి గాని 101కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు యం. శ్రీనివాసరావు, మట్టయ్య, సత్యనారాయణ, రవి, సురేందర్ ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# అప్పన్నపేట వద్ద రోడ్డు ప్రమాదం

**- కారు బైకు డి వ్యక్తి మృతి**

**- మృతుని వివరాలు తెలియ రాలేదు**






గరిడేపల్లి ఏప్రిల్ 18 (నిజం చెబుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట శివారులో కారు– బైక్ ఢీకొన్న ఘటనలో గుర్తు తెలియని వ్యక్తి కి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం తో 108 సిబ్బంది హుజుర్నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రాధమిక చికిత్స చేసారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో 108లో సూర్యాపేట జిజిఎచ్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. 108 సిబ్బంది మృత దేహాన్ని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఇతన్ని గుర్తుపట్టిన వారు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగలరని పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను కోరుతున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి లయన్స్ క్లబ్ ఆఫ్ 3000 రూపాయల ఆర్థిక సహాయం



నేరేడుచర్ల ఏప్రిల్, 18(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ చెందిన రెడపంగు శోభన్ అనారోగ్యంతో బాధపడుతుండగా, వైద్య ఖర్చుల నిమిత్తం లయన్స్ క్లబ్ తరఫున రూ.3000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేదవారికి సేవా దృక్పథంతో తోడ్పాటు అందిస్తోందని చెప్పారు.ఈ సహాయం అందించడంలో సహకరించిన వల్లూరి శ్రీనివాస్, కొణతం సీతారాం రెడ్డి, బట్టు మధు గార్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, లాయర్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల పట్టణ కేంద్రం లో చలివేంద్ర ప్రారంభం

**- ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాల ఏర్పాటు.**



నేరేడుచర్ల ఏప్రిల్ 18 (నిజం చెపుతాం న్యూస్):ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మిలు అన్నారు, శుక్రవారం స్థానిక ప్రధాన కూడలి వద్ద వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకొని దాహార్తిని తీర్చుకోవాలని కోరారు, అనంతరం పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జిల్లా సాంప్రదాయాల ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత, జిల్లా కమ్యూనిటీ ఇన్ చార్జ్ కందిబండ వాసంతి, జోన్ చైర్మన్ గెల్లిలక్ష్మీనరసింహారావు,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీ ప్రసన్న, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఐత సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి, కోశాధికారి చెరుకు కవిత, మాజీ అధ్యక్షుడు ఊటుకూరి నటరాజ్, గూండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, తడకమళ్ళ పరమేశం, వీరవల్లి కోటేశ్వరరావు, గజ్జల కోటేశ్వరరావు, పాల్వాయి గోపాలకృష్ణ, గరిణె వాసు, రాచకొండ రవి, అశోక్, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర శుక్రవారం సందర్భంగా బహిరంగ సిలువ మార్గం





**- గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు**
**- ప్రొద్దుటూరు విచారణ పరిధిలో బహిరంగ సిలువ మార్గం.లి .**

బోనకల్, ఏప్రిల్ 18, నిజం చెపుతాం:ప్రొద్దుటూరు విచారణలో పవిత్ర శుక్రవారం ( గుడ్ ఫ్రైడే) సందర్భంగా ప్రొద్దుటూరు విచారణ గురువులు లిఫాదర్ యేసు రత్నం ఆధ్వర్యంలో సిలువ మార్గం ను లక్ష్మీపురం గ్రామంలో ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు పొందిన సిలువ శ్రమలను, పొందిన పాటులను గూర్చి తెలియజేస్తు, సిలువను ఆరాధిస్తూ, ప్రదర్శనగా భక్తి శ్రద్ధలతో బహిరంగ సిలువ మార్గం నిర్వహించారు.ఏసు మరణం ప్రజల పాప విమోచనకు కారణమైన మరణం, కావున ఈ శుక్రవారాన్ని శుభదాయకం అని క్రైస్తవులు నమ్ముతారు, క్రీస్తు శ్రమలను తెలియజేస్తూ, క్రీస్తును ఆరాధిస్తు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఏసుక్రీస్తు మార్గంలో నడుస్తూ, సాటి వారి పట్ల ప్రేమ, గౌరవంతో ఉండాలని, శాంతి సమాధానంతో ఏసు ప్రేమలో జీవించాలని ప్రార్థించారు.ఈ యొక్క సిలువ మార్గంలో ప్రోద్దుటూరు విచారణ పరిధిలో గల, సీతారాంపురం, రెడ్డి గూడెం, నాగిల్లికొండ, తుటికుంట్ల, లక్ష్మీ పురం, గోవిందాపురం, రామాపురం, గ్రామాల దీక్షాపరులు, సంఘస్తులు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు...

# ఆర్.సి.యం చర్చి సంఘస్తుల ఆరాధన

భద్రాచలం ఏప్రిల్ 18 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గుడ్ ఫ్రైడే సందర్భంగా సారపాక పురవీధుల్లో ఆర్.సి.యం సంఘాలైన సారపాక, రెడ్డిపాలెం, ముసలమడుగు, కృష్ణ సాగర్, సంఘాల నుండి 40 రోజులు పవిత్రంగా దేవుని ఆరాధించి శరీరక ఉపవాస దినములు పూర్తి చేసుకొని దేవుని రక్షణలో అందరూ రక్షణ పొందాలని ప్రభువైన ఏసుక్రీస్తు భూ జనులను రక్షించేటందుకే గలివాలే కొండపై సిలువలోతన రక్తాన్ని కార్చి ప్రాణాలు విడిచాడని అందుకు గాను భూ జనులకు పాప రక్షణ కలిగిందని ప్రతి సంవత్సరం గుడ్ ఫ్రైడే రోజున పరిశుద్ధ సిలువను భుజాలపై మోస్తూ భక్తి శ్రద్ధలతో దేవుడి ఆరాధిస్తూ,ఆరాధన పాటలను ఆలపిస్తూ ఆనాడు ప్రభువైన ఏసుక్రీస్తు చిత్రహింసలు అనుభవిస్తూ కొరడా దెబ్బలు తింటూ ఎన్ని మార్లు అయితే సిలువను దింపుతూ గలీవాల కొండకు చేరారో అదేవిధంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం నుండి సారపాక వరకు ఎత్తిన సిలువను దింపుకుంటూ ప్రార్థనలు చేస్తూ పరిశుద్ధ సిలువ మార్గంలో నడిచారు ఈ కార్యక్రమంలో పాస్టర్ సవియో బాబు ఓ సి డి, పాస్టర్ అనిల్ బాబు ఓ సి డి,



పాస్టర్ అవినాష్ ఓ సి డి సారపాక రెడ్డిపాలెం ముసలమడుగు కృష్ణసాగర్ ఆర్.సి.యం చర్చి సంఘస్తులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఇల్లందులో ముస్లింల ఆధ్వర్యంలో మానవహారం

నందు ఏప్రిల్ 18 ( నిజం న్యూస్) కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణములో ఉన్న అన్ని మసీదుల్లో శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు అందరూ మానవహారముగా ఏర్పడి నల్ల బ్యాడ్జీలు ధరించి మసీదుల వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పట్టణంలో మానవహారం నిర్వహించారు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు ఈరోజు నిర్వహించిన మానవహార కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ముస్లిం మత పెద్దలు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం యువకులు



అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు

# ఉచిత చేతి పంపులు ప్రారంభం....

**- సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్...**

కల్లూరు ఏప్రిల్ 18(నిజం న్యూస్)మండల కేంద్రము లో శాంతినగర్, రఘునాధ బంజర, మండాలపాడు గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను సిడిప కార్యదర్శి ఏనోస్ కుమార్, వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్ తో కలసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్ కి తెలియజేయటం జరిగిందని అన్నారు.ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 2 లక్షల పది వేల రూపాయల విలువగల చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామంలో చేతిపంపులను ఏర్పాటు చేయగ



గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని పూల మాలలతో ,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు తేలూరి సంజీవరావు, ఇజ్రాయిల్, జీవన్ కుమార్,రాజశేఖర్, సత్యనారాయణ, జైదీప్, మహిళలు పలువురు పాల్గొన్నారు.

# ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



ఇల్లందు ఏప్రిల్ 18 ( నిజం న్యూస్) రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గుండాల మండలం ఆళ్లపల్లి గ్రామం రైతు వేదికలో భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ ఏ ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు ప్రస్తుతం మండల తాసిల్దార్లు సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు

# కేంద్ర ప్రభుత్వం సవరించిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలి..

**- మైనారిటీలు నిర్వహించిన ర్యాలీకి సిపిఎం సంపూర్ణ మద్దతు**
**- రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం...**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు..**






భద్రాచలం ఏప్రిల్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ముస్లిం మైనారిటీల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం సవరించిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని కోరుతూ భద్రాచలం నియోజకవర్గం లోని ముస్లిం మైనారిటీలు నిర్వహించిన ర్యాలీలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మైనార్టీలు తమ న్యాయమైన హక్కు కోసం చేస్తున్న పోరాటానికి సిపిఎం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతునుతెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లిం మైనార్టీల మనోభావాలను దెబ్బతీస్తుందని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానం ఉన్నదనిమచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు.వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధమయినదనిఎందుకంటే ఈ చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 15 (మత ఆధారంగా వివక్ష నిషేధం), ఆర్టికల్ 21 (జీవించే హక్కు), ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ), ఆర్టికల్ 26 (మత సంస్థల నిర్వహణ హక్కు), ఆర్టికల్ 29 (సాంస్కృతిక హక్కులు), ఆర్టికల్ 30 (మైనారిటీ విద్యా సంస్థల నిర్వహణ హక్కులు), ఆర్టికల్ 30-ఏ (ఆస్తి హక్కు) ఇలా మొత్తం 8 ఆర్టికల్స్ ను ఈ చట్టం ఉల్లంఘిస్తుందని అన్నారు.గత చట్టంలో ఎవరైనా తన ఆస్తిని వక్ఫ్( మత ధార్మిక, సేవ కార్యక్రమాల కోసం దానం చేయడం) చేసే అవకాశం ఉండేదని.సవరించిన చట్టం ప్రకారం ఎవరైనా తన ఆస్తిని వక్ఫ్ చేయాలంటే ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించాలనే షరతు పెట్టారని,ముస్లిమేతరులు ఎవరైనా తమ ఆస్తిని దర్గాలకు, మసీదులకు తదితర మత ధార్మిక, సేవ కార్యక్రమాల కోసం దానం చేయాలంటే వారు ముందు ఇస్లాం మతంలోకి మారాలని, ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించాలని,ఆ తర్వాతనే తన ఆస్తిని వక్ఫ్ అంటే మత ధార్మిక సేవ కార్యక్రమాల కోసం దానం చేయాల్సి ఉంటుందని. అలాగే ముస్లింలు కూడా వక్ఫ్ చేయాలంటే ఐదు సంవత్సరాలుగా ఇస్లాంను ఆచరిస్తున్నట్లునిరూపించుకోవాల్సి ఉంటుందని,ఏ మత ధార్మిక, సేవ కార్యక్రమాలకు ఇచ్చే దానాలపై ఇలాంటి షరతులు లేవని. కేవలం ముస్లిం మత ధార్మిక, సేవ కార్యక్రమాల ఇచ్చే దానాలపై ఇలాంటి షరతులు విధించారని,. ఏ మత ధార్మిక, సేవా సంస్థల బోర్డులలో ఆయా మతాలు చెందని వారికి స్థానం లేదు,కానీ ముస్లింలకు చెందిన వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు సభ్యులుగా ఉండాలనే సవరణ చేయడం. ఈ రెండు సవరణలు పూర్తిగా రాజ్యాంగంలోని సమానత్వాన్ని కల్పించే ఆర్టికల్ 14 కి విరుద్ధం. అంతేకాదు మత వివక్షత పాటించడం. ఇది కూడా ఆర్టికల్ 15 కు వ్యతిరేకం అని విమర్శించారుమైనారిటీ సంస్కృతి, భాష, మతాన్ని విద్య ద్వారా పరిరక్షించడానికి ఒక రక్షణ కవచంగా పనిచేస్తుందని, వక్ఫ్ సవరణ చట్టం - 2025 ద్వారా ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడం ద్వారా ముస్లిమేతరులు జోక్యం చేసుకునే అవకాశం ఉంటుందని ఇది ఆర్టికల్ 30(1) ప్రకారం మైనారిటీలకు కల్పించిన హక్కులను నిరాకరించడం. అవుతుందని దుయ్యబట్టారు. వక్ఫ్ ఆస్తులను దురాక్రమణ దారుల చెర నుండి విడిపించడానికి ఆయుధంగా ఉపయోగ పడుతున్న 1995 వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 ని సవరణ చట్టం తొలగించింది. దీనిని రద్దు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం దురాక్రమణదారుల చేతుల్లోకి పోయిన వక్ఫ్ ఆస్తులను విడిపించడానికి అవకాశం లేకుండా చేసిందని అన్నారు.వక్ఫ్ సర్వే కమిషనర్ విధానాన్ని రద్దు చేయడం. ఏదైనా భూమి సర్వే చేసి అది వక్ఫ్ ఆస్తా, కాదా అని నిర్ణయించే ఒక స్వతంత్ర వ్యవస్థగా వక్ఫ్ సర్వే కమిషనర్లు వ్యవహరించేవారని, ఇప్పుడు ఈ అధికారం రెవిన్యూ అధికారులకు అప్పగించడం ప్రభుత్వానికి వక్ఫ్ బోర్డుకు మధ్య ఆస్తుల వ్యవహారంలో తగాదా వస్తే ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని,రాజకీయ జోక్యం కూడా పెరుగుతుందని అన్నారు.ఈ చట్ట సవరణ ద్వారా వక్ఫ్ ట్రిబ్యునల్, వక్ఫ్ బోర్డు అధికారాలు కుదించి నామమాత్రపు వ్యవస్థలుగా మిగిల్చడం జరిగిందన్నారు.వక్ఫ్ సవరణ చట్టాన్ని పరిశీలించినప్పుడు కొత్తగా వక్ఫ్ చేయకుండా ఆటంకాలు కల్పించడం. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా మతాల మధ్య వివక్షతను చూపించడం, మత విద్వేషాలని పెంచడం, వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసిన వారికి అనుకూలంగా వ్యవహరించడం. భవిష్యత్తులో కబ్జాలు చేసే వాళ్ళకి అవకాశం కల్పించడం, వంటి నష్టదాయకమైన సవరణలు ఉన్నాయని అందుకే ఈ వక్ఫ్ చట్టాన్ని ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. ఈ ర్యాలీలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్ సంద్ర భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి

**- డి.ఎస్.పి ఎన్ చంద్రబాబు**

ఈరోజు ఏప్రిల్ 18 ( నిజం న్యూస్)ఇల్లందు పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేయడం జరిగింది ఇల్లందు డిఎస్పి గారు ఆదేశానుసారం గోవింద్ సెంటర్ లో ఇల్లందు పట్టణ ఎస్ ఎస్ ఓ గారు మరియు ఎస్సై సూర్యం ఎస్సై హసీనా సిబ్బంది ఆధ్వర్యంలో వాహనములు తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి గారు ఎన్ చంద్రబాను గారు మాట్లాడుతూ హెల్మెట్ పైన అవగాహన కల్పించడం జరిగింది మరియు హెల్మెట్లు పెట్టుకోకపోవడం వలన ఏదైనా ఆక్సిడెంట్ జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది కావున అందరూ వాహనదారులు హెల్మెట్ వాడాలని మరియు పెట్టుకోవాలని తెలియజేయడం జరిగింది అతివేగంగా నెగ్లెట్ గా నడపరాదుఅదేవిధంగా లైసెన్స్ లేకుండా పత్రాలు లేకుండా




వాహనదారులు ఉండరాదు అటువంటి వారి పైన ఫైనల్ విధించడం జరుగుతుంది డిఎస్పి గారు మాట్లాడుతూ మారకద్రవ్యాలు గాంజా గుట్కా లాంటి సేవించరాదని యువతకు ఉద్బోధించడం జరిగింది

# ఎల్ అండ్ టి ఫైనాన్స్ వేధింపులకు మరో ప్రాణం బలి





**- మొన్న మదిర లో నేడు గోవిందపురంలో ఫైనాన్స్ వేధింపులు బలి అవుతున్న ప్రజలు**

బోనకల్, ఏప్రిల్ 18. నిజం చెపుతాం:ఆర్థిక ఇబ్బందులతో ఫైనాన్స్ కట్టలేక కంపెనీ వాళ్లు పెట్టే వేధింపులు తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గోవిందా పురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం గోవిందాపురం గ్రామానికి చెందిన ఇసంపల్లి సైదా (35) తండ్రి వెంకన్న వ్యవసాయ నిమిత్తము ట్రాక్టర్ కొనుగోలు చేసి, దాని అప్పు తీర్చుటకు ఎల్ అండ్ టీ సంస్థ వద్ద ఫైనాన్స్ అప్పు తీసుకోవడం జరిగినది. అట్టి ఫైనాన్స్ కంపెనీ వాళ్ళు ప్రతినెలా చెల్లించే వాయిదాలు చెల్లించాలని పలుమార్లు ఒత్తిడి చేయడం జరిగినది. ఆర్థిక ఇబ్బందుల వలన కొంచెం గడువు కావాలని అడిగినా కానీ సదరు కంపెనీ వారు ఇంటికి వచ్చి పదేపదే వేధించడంతో తట్టుకోలేక పురుగుమందు సేవించి, వెంటనే ఖమ్మం ప్రైవేట్ హాస్పిట కి తరలించగా ప్రవేటు హాస్పిటల్లోనే చికిత్స పొందుతూ మరణించడం జరిగినది. మృతుడికి భార్య ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు.

# ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎలిఫెంట్ చౌరస్తాలో ధర్నా, ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( నిజం చెపుతాం)రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పిలుపు మేరకు మన ప్రియతమా నాయకులు సోనియా గాంధీ రాహుల్ గాంధీ మీద బీజేపీ ప్రభుత్వం ఈ డి ముసుగును అడపెట్టుకొని నేషనల్ హెరాల్డ్ కేసు లో వారి పై ఛార్జ్ షీట్ ఫైల్ చేసినందుకు. దానిని వెతిరేకస్తూ శుక్రవారం ఎలిఫెంట్ సర్కిల్ వోదా మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా వచ్చిన ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ సీనియర్ నాయకులు బాలరాజ్ గౌడ్, ఎస్ వి కిట్టు, జానీ భాయ్,పార్వతలు, శ్రీనివాస్ రెడ్డి, వర్మ, రూపేందర్ రెడ్డి, రాంపల్లి సాయి,బాల కృష్ణ, మనోహర్ శైలజ, సునీత, ఇజరోట్



బోను, లక్ష్మి, ఇంతియాజ్ బేగం,యూత్ కాంగ్రెస్ నాయకులు వినేసి యాదవ్, మైథిలి, షాయిడ్,రేవంత్, జఫ్ఫార్ పర్వీజ్, నాగ, సాయి, అఖిల్,అస్లాం, గణేష్, రామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





**- వేసవిలో ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చాలన్న బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( నిజం చెపుతార )ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ కరెంట్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి విచ్చేసి తన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీవ్ర ఎండల కారణంగా ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ఉమారెడ్డి, కారిపే సంతోష్, మహేందర్ రెడ్డి, సాయి, జగన్, రంగ భాస్కర్, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా రాహుల్ గాంధీ ల పై టిడిపి కేసులను తక్షణమే ఎత్తివేయాలి...





**- రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడిబొయిన గిరిబాబు**

**- ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18( నిజం చెపుతాం) రామంతపూర్ మెయిన్ రోడ్ లో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి మురళి గౌడ్ ల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి, మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు,ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి ఏఎస్ రావు నగర్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గడ్డం రవికుమార్ బౌరంపేట కృష్ణ,బొజ్జ రాఘవ రెడ్డి ఐకాన్ మోహన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మాజీ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పి కోటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి,పబ్బు గణేష్, బెజ్జం యాదగిరి, కిషన్ నాయక్, బాల నరసింహ, కుందనపల్లి నరసింహ, ప్రకాష్,రాజేష్,వాసు,సతీష్,సింగం కిరణ్, మురళి, సాయి ముదిరాజ్, పూస మల్లికార్జున్, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ప్లేనరి సమావేశాన్ని విజయవంతం చేయండి

**- రాష్ట్ర కన్వీనర్,గరిక సుధాకర్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 18 ( నిజం చెపుతార ) సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ నందు ఏప్రిల్ 21 సోమవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశము టి యు ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగు సమావేశంలో 33 జిల్లాల ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు, సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయిందని గుర్తుచేస్తూ ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇళ్ల స్థలము, 25 వేల రూపాయల పింఛను, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు, ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఇచ్చి మాటను నిలబెట్టుకోవాలని ఇట్టి విషయంపై ఈ హక్కులను సాధించుకోవడానికి ఏం చేయాలనే విషయంపై సమావేశం ఏర్పాటు చేస్తున్నాము అని గరిక సుధాకర్ అన్నారు , ఈ కార్యక్రమంలో దొమ్మటి కిరణ్ రాష్ట్ర మీడియా కన్వీనర్, ఎర్వ అశోక్ బండి వినేష్ తదితరులు పాల్గొన్నారు,

# ఉప్పల్ 108 అంబులెన్సులో మహిళా ప్రసవం

**- మహిళకి పురుడు పోసిన ఉప్పల్ 108 అంబులెన్సు సిబ్బంది,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 18 ( నిజం చెపుతాంమేడిపల్లిలో నివాస ఉంటున్న లక్ష్మి యాదవ్ భర్త మహేష్ యాదవ్ గర్భవతి అయిన ఆమె పురుటి నొప్పులు రావడంతో ఇబ్బంది పడుతూ 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు, సమాచారం అందుకున్న ఉప్పల్ 108 సిబ్బంది హుటాహుటిన మేడిపల్లికి వెళ్లి గాంధీ హాస్పిటల్ కి తీసుకొని వెళ్తుండగా, ఉప్పల్ దగ్గరలో ఆమెకి పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ లోనే ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది, తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు, తల్లి బిడ్డను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాయిన్



చేయడం జరిగింది,108 సిబ్బంది అత్యవసర మెడికల్ టెక్నీషియన్ నాగరాజు,పైలట్ ఉపేందర్ హాస్పిటల్లో చేర్పించడం జరిగిందిసవం

# 2025 తెలంగాణ అంతర్ జిల్లాల పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ ప్రారంభం

**- కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,**

**- ఎక్స్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( నిజం చెపుతాం)ఛాంపియన్షిప్ సెక్రటరీ పవర్ లిఫ్టర్ ఏషియన్ గోల్డ్ మెడలిస్ట్ కందగట్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ 2025 అంతర్రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు 18, 19, తేదీలలో రామంతపూర్ మల్టీ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది, కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బండారు వెంకటరావు, ముత్తినేని జగదీష్, సీనియర్ లిఫ్టర్ బుర్ర రాజేశ్వర్, తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్



చైర్మన్ బుచ్చిదాస్ గౌడ్, స్టేట్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, జోసఫ్ జేమ్స్, తదితరులు పాల్గొనడం జరిగింది,

# ఎన్ కె ఎస్ లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( నిజం చెపుతాం ) లీగల్ సర్వీసెస్ అధినేత అడ్వకేట్ విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫణేంద్ర చిలుకనగర్ డివిజన్ ఇంచార్జి గోనె శ్రీకాంత్, హైకోర్టు అడ్వకేట్ నగేష్ బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా,జగన్మోహన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ఉపేందర్,శివ,తది తరులు పాల్గొన్నారు .



# గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్ధన లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 ( నిజం చెపుతాం)చిలకనగర్ డివిజన్ ఆదర్శనగర్ లో గల బీర్ శబ్బా చర్చ్ లో పాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని ఏసుక్రీస్తు ఆశీర్వచనాలు పొందిన రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మనుషుల పాప వియోచన కొరకు ఏసుక్రీస్తు శిలువపై త్యాగం చేసిన పవిత్రమైన రోజు ఇది అని ఆయన తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్ శబ్బా చర్చ్ సభ్యులు కరిపే సంతోష్, పిల్లి నాగరాజు, పల్లె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ నగరంలో భారీ దొంగతనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (నిజం చెపుతాం):-నిజామాబాద్ నగరంలోని 6వ టౌన్ పీఎస్ పరిధిలో భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. మిస్బావుల్ రెహ్మాన్ అనే వ్యక్తి కుటుంబ హైదరాబాద్ వెళ్లగా, గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. బీరువాను ధ్వంసం చేసి 13 తులాల బంగారం, 40 తులాల వెండి, నగదును ఎత్తుకెళ్లారు. ఉదయం మిస్బాహుల్ రెహమాన్ కొడుకు ఇంటికి వచ్చే చూసి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నిజామాబాద్: రచ్చ రవి చేతుల మీదుగా పడకంటి రాముకు సత్కారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (నిజం చెపుతాం):-జబర్దస్త్ ఫేమ్ సినీ నటుడు రచ్చ రవి హైదరాబాద్ మణికొండలో తన నివాసంలో శుక్రవారం నిజామాబాద్కు చెందిన సోషల్ వర్కర్ పడకంటి రామును శాలువాతో సత్కరించారు. రాము ఇటీవల సోషల్ వర్క్ చేసిన సేవలకు గుర్తింపుగా ఓ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఈ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో డీబీఎస్ బ్యాంక్ మేనేజర్ పోశాల నాగరాజు పాల్గొన్నారు.

# నీలాంబరి సిల్క్స్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 18 నిజం చెపుతాం సాకేత్ మెయిన్ రోడ్ భవాని నగర్ డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో నీలాంబరి సిల్క్ ఆధ్వర్యంలో నీలాంబరి పట్టు బ్రహ్మోండం నీ సినీ తార సంయుక్త మీనన్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుట్టుగా ర్యాం పులు.. మొదలు పెట్టడంలో...ఆంతర్యంమేమిటో..!

**- చర్ల మండలంలో ఏం జరుగుతుంది..?**
**- రెవిన్యూ ధికారులకు.. తెలిసే తెలియనట్లు ఉన్నారా..**
**- జిల్లా కలెక్టర్ స్పందించాలి.. నిజాలు నిగ్గు తేల్చాలి...**
**- ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్,ఇర్పరాజు..**



చర్ల ఏప్రిల్ 18 (నిజం చెపుతాం) చర్ల మండలంలో ఆదివాసీ సొసైటీ ఇసుక రీచ్ లు గుట్టుగా మొదలు పెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో ఉన్నతాధికారులు నిజాలు నిగ్గు తేల్చాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు డిమాండ్ చేశారు.అసలు చర్ల మండలంలో ఎన్ని ర్యాంపులు మంజూరు అయ్యాయి? వాటి గురించి విధివిధానాలు రెవిన్యూ అధికారులకు తెలియకపోవడం ఏంటని తెలిసి తెలియనట్లు ఉన్నారా అంటూ ప్రశ్నించారు. ఓ వైపు సొసైటీ ఇసుక రీచ్ లో ఆదివాసీ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చెపుతున్న అధికారులు.మరోవైపు బడాబాబులకు సొసైటీ ర్యాంపుల్లో రెడ్ కార్పెట్ పరచడం ఏంటని మండిపడ్డారు? ఇప్పటికే డీ సిల్టింగ్ పేరిట డైరెక్ట్ లోడింగ్ అంటూ ఆదివాసీ ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని,మళ్ళీ అదే పంథాలో సొసైటీ ఇసుక ర్యాంపులు నడుపుతున్నారని ఆరోపించారు.ఇందుకు సాక్ష్యం సొసైటీ ర్యాంపులు గుట్టుగా మొదలు పెట్టడమే అన్నారు.ఆయా గ్రామాల్లో సొసైటీ ర్యాంపు ఉన్నట్లు సదరు గ్రామ ప్రజలకే తెలియని పరిస్థితులు దాపురించాయని అన్నారు.తమ గ్రామాల్లో ర్యాంపా ఎక్కడిది అంటూ అమాయక ఆదివాసీ ప్రజలు ఆశ్చర్య పోతుంటే మరోవైపు బడాబాబులు ఏకంగా గోదారిలో తవ్వకాలు మొదలు పెడుతున్నారని మండిపడ్డారు..

**పీసా గ్రామసభలు అవసరం లేదా..?**

ఇసుక ర్యాంప్ ల పేరిట ఆదివాసీ చట్టాలను కాలరాస్తున్నారని ఈ విషయాన్ని ఆదివాసీ సమాజం గమనించాలని కోరారు.తమకు అనుకూలంగా ఉన్న అమాయక ఆదివాసీ ప్రజలతో సంతకాలు పెట్టించుకుని పీసా చట్టాలను పాతర వేయడమేంటని ప్రశ్నించారు..తూతూమంత్రపు గ్రామసభలు నిర్వహించి ఆదివాసీ ప్రజల నడుమ గొడవలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.ఏజెన్సీ చట్టాలను కాలరాస్తూ ఎంచక్కా కోట్లకు పడగలెత్తున్నారని ఆరోపించారుకాంగ్రెస్ ప్రజా పాలన అంటే తమ నాయకులకు ర్యాంపులు కట్టబెట్టడమేనా..?నాడు బిఆర్ఎస్ పార్టీ ఏ విధంగా ర్యాంపులను తమ నాయకులకు కట్టబెట్టి అక్రమాలు చేసి అధికారం కోల్పోయిందో నేడు కాంగ్రెస్ పార్టీ అదే చేస్తోందని ఆరోపించారు.ఇసుక మాఫియా పై ఉక్కుపాదం, ఇసుక అక్రమాలు కట్టడి అంటూ హడావుడి చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ఎందుకు సైలెంట్ గా ఉందని ప్రశ్నించారు.మొన్నటి వరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్ల మండలంలో హడావుడి చేసిన జిల్లా అధికారులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు?తమ తమ నాయకులతో ఇసుక అక్రమాలకు తెరలేపి అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పడుతోందన్నారు.ఇప్పటికైనా చర్ల మండలంలో సొసైటీ ర్యాంపుల లెక్కలు తేల్చి ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు, అలాగే లేని యెడల ఆదివాసీ ప్రజలను కూడగట్టి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు....అలాగే ఆదివాసులు కీ ఉపాధి కల్పించాలని న్యాయ పోరాటనికి న్యాయస్థానం ను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు...

# ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకుల ఫిర్యాదు

షాద్ నగర్ ఏప్రిల్ 18 (నిజం చెపుతాం )పుట్టిన తేదీ సర్టిఫికెట్ను సృష్టించి ప్రమోషన్ కోసం ప్రభుత్వాన్ని నిబంధనలను పక్కదారి పట్టించిన ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఆకాష్ నాయక్,రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా విద్యార్థి సంఘం, శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో వారు ఫిర్యాదు చేసిన ప్రతిని మీడియాకు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లేడు చౌదర్ గూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచేర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత స్థాయి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం. వెంకట్ రెడ్డి గణిత శాస్త్ర ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతున్నారు అయితే ఆయన పుట్టిన తేదీ ప్రకారం ఆయన రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్ ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం 2024 ఏప్రిల్ మాసంలో ఉద్యోగ విరమణ పొందాల్సి ఉంది కానీ అలా కాకుండా (జి హెచ్ ఎం)గెజిటెడ్ హెడ్ మాస్టర్ ప్రమోషన్ కోసం తన డేట్ అఫ్ బర్త్ తన ఒరిజినల్ డేటాఫ్ బర్త్ 05/04/1963 పదవ తరగతి స్కూల్ బోనోఫైడ్ ఉండగా ప్రమోషన్ కోసం 05/04/1965గా ఉద్యోగ సర్వీస్ పుస్తకంలో మరియు ఆన్ లైన్ లో మార్చుకొని గత 12 నెలలుగా ప్రభుత్వాన్ని మరియు విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ పెద్దఎల్కిచేర్ల ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ సుమారు 15 లక్షల రూపాయల వరకు జీతాన్ని తీసుకున్నాడు




అంతేకాకుండా 2013 వ సంవత్సరంలో ఆయన ప్రమోషన్ కోసం హైదరాబాదులోని కోటి ఆసుపత్రిలో ఫేక్ వికలాంగుడి సర్టిఫికెట్ తీసుకొని వికలాంగుల కోట కిందనే ప్రమోషన్ తీసుకున్నారని (ఆర్ జె డి) రీజినల్ జాయింట్ డైరెక్టర్ విచారణ జరిపి గతంలోనే మహబూబ్ నగర్ జిల్లా డీఈఓ గారికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది కాబట్టి ఆయన పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టించి పేద విద్యార్థులకు అన్యాయం చేసిన అతనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము..

# జనసేవలో అంకితభావానికి గౌరవం... డాక్టర్ వెంకన్న బాబుకు విశిష్ట పురస్కారం

**- ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ అవార్డు**



షాద్ నగర్ ఏప్రిల్ 18 (నిజం చెపుతాం )బీరంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ సామాజికవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ తరపున ఆయనకు ఈ గౌరవం కలిగింది. భాగ్యనగరంలోని నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలోనీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఏషియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి అకాడమీ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. లైన్స్ క్లబ్, నేషనల్ హ్యూమన్ రైట్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కన్స్యూమర్ ఫోరం ద్వారా సామాజిక సేవ, వైద్య సేవలు, జర్నలిజం, యువత అభివృద్ధి వంటి విభాగాల్లో డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించామని నిర్వాహకులు తెలిపారు. కరోనా సంక్షోభ సమయంలోను పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వెంకన్న బాబు సేవలు ప్రశంసనీయం అని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ...డాక్టర్ వెంకన్న బాబు సేవా దృక్పథం, ప్రజల పట్ల నిబద్ధత, విలువలతో కూడిన జీవనశైలి ఆయనను ఈ గౌరవానికి అర్హుడిగా చేశాయని పేర్కొన్నారు.డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు స్పందిస్తూ....ఇన్నేళ్లుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ రూపంలో గుర్తింపు రావడం సంతోషంగా ఉంది అని,ప్రతి ఒక్కరూ తమ తమ స్థాయిలో సామాజిక బాధ్యతను పంచుకుంటూ పని చేస్తే సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన యూనివర్సిటీకి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు..

# 6 గ్యారంటీలను అమలు చేయాలి

**- సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు....**
**- సిపిఐఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సమస్యల సర్వే.....**



భద్రాచలం ఏప్రిల్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించాలని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం సుభాష్ నగర్ కాలనీలో సిపిఐఎం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సర్వేను నిర్వహించారు ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ సుభాష్ నగర్ కాలనీని ముంపు నుండి కాపాడేందుకు కరకట్ట పనులు సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కేవలం ఫ్రీ బస్సు పథకం మాత్రమే ప్రారంభించి 6 గ్యారంటీని అమలు చేశాను అని చెప్పడం సరైనది కాదని ఎంతోమంది పేదలకు గ్యాస్ సబ్సిడీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు కావటం లేదని ఆరోపించారు. మహిళలకు 2500 ఇస్తామన్న గృహలక్ష్మి పథకం ఎప్పుడు అమలు చేస్తారు స్పష్టమైన తేదీని ప్రకటించాలని అదేవిధంగా ఆసరా పెన్షన్లు 4వేల రూపాయలకు వెంటనే పెంచాలని కోరారు. ప్రభుత్వ నూతనంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం కూడా ఆశించిన స్థాయిలో లేదని ఆ పథకాన్ని కూడా మరోసారి పునర్ సమీక్షించి నాణ్యమైన సన్న బియ్యాని పేదలకు అందించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా పట్టణ వ్యాప్తంగా స్థానిక సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని పట్టణ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై త్వరలో ఆర్డీవో తాసిల్దార్ పంచాయతీ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్ శాఖ సభ్యులు కే వసంత ధనలక్ష్మి ఉష మంజుల రమాదేవి దారుగా తదితరులు పాల్గొన్నారు.

# సెలవు దినాలలో ఇసుక అనుమతులపై అంతర్యం ఏమిటి?

**- చరవాణిలో అనుమతి పత్రాలు అడిగితే తడబడిన తాహసిల్దార్..**
**- మరుక్షణమే తెల్ల కాగితంపై తాహా సిల్దార్ ముద్ర లేకుండా అనుమతులు ఇచ్చినట్టు వాట్సప్..**
**- గ్రామాలలో పలుకుబడి ఉన్న నాయకులకు ఒక న్యాయం సామాన్య ప్రజలకు ఒక న్యాయమా?**
**-అధికార పార్టీ నాయకులకు అండగా నిలుస్తున్న రెవెన్యూ అధికారులు..**
**- మండలంలో అధికారుల కనుసైగలోనే అక్రమ దందాలని ప్రజల ఆరోపణ..**

మాడ్గుల ఏప్రిల్ 18 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని గిరి కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం సెలవు దినమైన సీసీ రోడ్లకు ఇసుక తరలింపుకు అనుమతులు ఉన్నాయంటు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నాలుగు ట్రాక్టర్లు ఓ జెసిబి తో పట్ట పగలే ఇసుక తరలిస్తున్నట్లు కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పేదోడు గూడు, బిందానం,మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి మట్టి,ఇసుక కొరకు అనుమతులు ఇవ్వాలని తాసిల్దార్ ను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పలుమార్లు ప్రాధేయపడిన కనికరించని తాహసిల్దార్ వినయ్ సాగర్ మాత్రం మండలంలోని గ్రామాలలో పలుకుబడి ఉన్న నాయకులకు అడగగానే అనుమతులు ఇవ్వడంలో అంతర్యం ఏమిటని మండల ప్రజలు చర్చిస్తున్నారు. ఎలాంటి ప్రభుత్వ అభివృద్ధి పనులకైనా ఇసుక తరలించడానికి అనుమతులు ఉండొచ్చు కానీ జెసిబితో ఇసుక తవ్వకాలకు అనుమతిచ్చే అధికారం ఈ తాసిల్దార్ కు ఎవరిచ్చారు అని మండలంలో ఒక చర్చనీయాంశంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా వాగులో జెసిబితో ట్రాక్టర్లలో ఇసుక నింపుతుంటే పోలీసులు వచ్చి చూసి వెళ్లడంలో అంతర్యం ఏమిటని మండలంలోని పలు గ్రామాలలోని కొంతమంది ప్రజలు చర్చిస్తున్నట్టు సమాచారం.




# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

లోకేశ్వరం, ఏప్రిల్ 18 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం శుక్రవారం భూమి పూజ చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ , కిష్టాపూర్ వాస్తవ్యులు డాక్టర్ దేవేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, లోకేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ కపిల్ , పి ఎ సి ఎస్ లోకేశ్వరం డైరెక్టర్ లు సోమ సుధీర్ రెడ్డి, బండి ప్రశాంత్ , మండల అంబేద్కర్ సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

**- కేసీఆర్ వాల్ రైటింగ్ తో ప్రజల్లో జోష్ నింపుతున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 18(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం లోని గ్రామ గ్రామాన ప్రతి గల్లీలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం చేయడం కోసం ప్రజలను ఉత్తేజ పరచడం కోసం వాల్ రేటింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీటీసీ నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 18(నిజం చెపుతాం)నిజాంపేట్ మండలం ర్యాలమడుగు మాజీ ఎంపీటీసీ అమర్య నాయక్ గారి తల్లి మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారము వారి ఇంటికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తండా నాయకులు తదితరులు ఉన్నారు.

# ర్యకర్తల కోసం కష్టపడదాం: బీజేపీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, (నిజం చెపుతాం):– ఇన్ని రోజులు నాయకుల ఎన్నికల కోసం కష్టపడ్డామని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కార్యకర్తల కోసం కష్టపడదామని బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పేర్కొన్నారు. వర్ని చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యకర్తల కృషి వల్లనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారన్నారు.

# భూ సమస్యలను గడువులోగా పరిష్కరిస్తాం: కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (నిజం చెపుతాం):–భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్కు లేదా సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదన్నారు.